News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :240 | ఖమ్మం | శుక్రవారం అక్టోబర్ 10, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## అమెరికా విధానాలు ఆర్థిక వృద్ధికి దోహదపడాలి

**ఇటీవల కఠిన నిబంధనలతో ఆందోళన**

**ఇలాంటి నిర్ణయాలు అస్థిరతకు, అపార్థాలకు దారితీస్తాయి**

**ఆ దేశ ప్రతినిధులతో భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి**

"అమెరికా తీసుకునే నిర్ణయాలు, అనుసరించే విధానాలన్నీ సానుకూల దృక్పథంతో.. అమెరికా, భారత్ మధ్య సంబంధాలను మరింత పెంపొందించేలా ఉండాలి. ఇటీవల అమెరికా పెంచిన సుంకాలు, హెచ్1బీ వీసాలపై విధించిన కఠిన నిబంధనలతో సర్వత్రా ఆందోళన నెలకొంది. ఇలాంటి నిర్ణయాలు ఆర్థిక వ్యవస్థను ప్రభావం చేయటంతో పాటు.. అస్థిరతకు, అపార్థాలకు దారితీస్తాయి. రెండు దేశాల మధ్య ఆర్థిక వృద్ధికి దోహదపడే విధానాలు అనుసరిస్తే.. ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుంది" అని


వివరాలు 2లో..

## పాక్ కు అమెరికా అత్యాధునిక క్షిపణులు



త్యాధునిక ఏఐఎమ్-120 క్షిపణులను పాకిస్థాన్ కు అమెరి కా అందించనున్నట్టు తెలిపింది. గగనతలం నుంచి గగనతలం లోని లక్ష్యాన్ని

వివరాలు 2లో..




# స్థానిక ఎన్నికలకు బ్రేక్

## 42% బీసీ రిజర్వేషన్ల జీవో 9పై స్టే

4 వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలన్న హైకోర్టు

2 వారాల్లో పార్టీలు రిప్లయ్ ఇవ్వాలని ఆదేశం

తదుపరి విచారణ 2 వారాలకు వాయిదా

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియకు ఆరంభంలోనే బ్రేక్ పడింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.9 అమలును నిలిపివేస్తూ హైకోర్టు గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నిన్న విడుదలైన ఎన్నికల నోటిఫికేషన్‌పై ప్రతిష్టంభన నెలకొంది. ప్రభుత్వం జారీ చేసిన ఈ జీవోను సవాలు చేస్తూ హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై రెండు రోజుల పాటు సుదీర్ఘంగా వాదనలు విన్న న్యాయస్థానం, జీవో అమలును తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ వ్యవహారంపై నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

వివరాలు 2లో..

## భారత్ చేరుకున్న ఆఫ్ఘనిస్తాన్ విదేశాంగ మంత్రి



న్యూ ఢిల్లీ : భారత పర్యటనలో భాగంగా ఆఫ్ఘనిస్తాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖీ గురువారం న్యూ ఢిల్లీ చేరుకున్నారు. నాలుగేళ్ల క్రితం ఆఫ్ఘనిస్తాన్‌లో అష్రఫ్‌ఘనీ ప్రభుత్వాన్ని కూల్చివేసి తాలిబన్లు అధికారాన్ని చేజిక్కించుకున్న తర్వాత.. ఆఫ్ఘన్ నుండి ఇది మొదటి ఉన్నతస్థాయి

వివరాలు 2లో..

## భారత్-ఆస్ట్రేలియాల మధ్య రక్షణ సహకారం



కాన్‌బెర్రా: భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా గురువారం కాన్‌బెర్రాకు చేరుకున్నారు. ఈ పర్యటన ఉద్దేశ్యం భారత్ - ఆస్ట్రేలియా మధ్య రక్షణ, వ్యూహాత్మక సహకారాన్ని మరింత బలోపేతం చేయడం. విమానాశ్రయంలో ఆయనను ఆస్ట్రేలియా ఉప రక్షణ మంత్రి

వివరాలు 2లో..

## గత ప్రభుత్వం చేసిన చట్టమే బీసీలకు ఉరితాడైంది

రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా పరిమితి విధిస్తూ గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం 2018లో చేసిన చట్టం బీసీలకు ఉరితాడైందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మండిపడ్డారు. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించకుండా భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆరోపించారు. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించేందుకు న్యాయపరంగా,


వివరాలు 2లో..





## సాహిత్యంలో హంగేరియన్ రచయితకు నోబెల్ ప్రైజ్

- 2025 సంవత్సరానికి సాహిత్య నోబెల్ బహుమతి ప్రకటన
- హంగేరియన్ రచయిత లాస్లో క్రాస్నహోర్కైకి పురస్కారం
- ఆయన దార్శనిక రచనలకు దక్కిన అరుదైన గౌరవం
- భయానక పరిస్థితుల్లోనూ కళా శక్తిని చాటారన్న నోబెల్ కమిటీ
- ప్రపంచ సాహిత్యంలో అత్యున్నత పురస్కారంగా గుర్తింపు

వివరాలు 2లో..



## భారత్-యూకే సహజ భాగస్వాములు



- ఢిల్లీలో బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ తో ప్రధాని మోదీ భేటీ
- ప్రపంచ స్థిరత్వానికి భారత్-యూకే బంధం ఓ ఆధారం అన్న మోదీ
- భారత్‌లో 9 యూకే యూనివర్సిటీల ఏర్పాటుకు అంగీకారం
- యూకే రాయల్ ఎయిర్‌ఫోర్స్‌కు శిక్షణ ఇవ్వనున్న భారత పైలట్లు
- ఉక్రెయిన్, గాజా సమస్యలపై చర్చలు, దౌత్యానికే మా మద్దతు
- ఇండో-పసిఫిక్‌లో సముద్ర భద్రతపై కలిసి పనిచేయాలని నిర్ణయం

వివరాలు 2లో..

## చిన్నవయసు నుంచే లైంగిక విద్య బోధించాలి



పాఠశాలల్లో లైంగిక విద్యా బోధనపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పాఠశాలల్లో లైంగిక విద్యను చిన్న వయసులోనే ప్రారంభించాలని సూచించింది. కౌమారదశలో జరిగే శారీరక, భావోద్వేగ మార్పులను విద్యార్థులు అర్థం చేసుకునేందుకు లైంగిక విద్యను ప్రారంభ దశ నుండే పాఠశాల పాఠ్యాంశాల్లో భాగంగా చేర్చాలని జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ అలోక్ ఆరాధేలతో కూడిన

వివరాలు 2లో..

## ఆరు గ్యారెంటీల లాగే, కాంగ్రెస్ 42 శాతం బీసీ రిజర్వేషన్లు కూడా ఓ డ్రామా

- స్థానిక సంస్థల్లో 42% బీసీ రిజర్వేషన్ల జీవోపై హైకోర్టు స్టే
- కాంగ్రెస్ పార్టీ నాటకాలు ఆడుతోందన్న హరీశ్ రావు
- ఆరు గ్యారెంటీల లాగే బీసీలను మోసం చేసే ప్రయత్నమని విమర్శ
- చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీ వేదికగా పోరాడాలని రేవంత్ కు సవాల్
- కేంద్రంపై ఒత్తిడి తెచ్చి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్
- ఢిల్లీ పోరాటంలో కలిసి వచ్చేందుకు బీఆర్ఎస్ సిద్ధమని ప్రకటన

వివరాలు 2లో..



## ఇలా నామినేషన్లు.. అలా వాయిదా..!

### కోర్టు స్టేతో నిలిచిన ఎన్నికల ప్రక్రియ..

### ఆశావహుల్లో నిరాశ



- పొద్దున జిల్లాల్లో నోటిఫికేషన్ జారీ చేసిన ఎన్నికల అధికారులు
- ఎంపీటీసీలకు 103, జడ్పీటీసీలకు 16 నామినేషన్లు దాఖలు
- హైకోర్టు ఆదేశాల ప్రకారం వ్యవహరిస్తామని ఎస్ఈసీ ప్రకటన

స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియకు హైకోర్టు స్టేతో బ్రేక్ పడింది. లోకల్?బాడీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం ఇచ్చిన జీవో 9పై హైకోర్టు స్టే విధించింది. ఈ మేరకు జీవో అమలు ప్రక్రియను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. బుధవారం విచారణ సందర్భంగా కోర్టు నుంచి ఎలాంటి స్టే రాకపోవడం, అలాంటి సంకేతాలు లేకపోవడంతో షెడ్యూల్ ప్రకారం ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఉదయం జిల్లాల వారీగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కోసం జిల్లా ఎన్నికల అధికారులు నోటిఫికేషన్?కు సంబంధించిన నోటీసులు జారీ చేశారు.

వివరాలు 2లో..

## సాహిత్యంలో హంగేరియన్ రచయితకు నోబెల్ ప్రైజ్

సాహిత్య రంగంలో ఈ ఏడాది నోబెల్ బహుమతి హంగేరియన్ రచయిత లాస్లో క్రాస్నహోర్కైని వరించింది. ఆయన విలక్షణమైన, దార్శనిక రచనలకు ఈ అత్యున్నత పురస్కారం దక్కినట్లు స్వీడిష్ అకాడమీ గురువారం అధికారికంగా ప్రకటించింది.ప్రపంచ వినాశనం వంటి తీవ్ర భయానక పరిస్థితుల మధ్య కూడా కళకు ఉన్న అపారమైన శక్తిని తన రచనల ద్వారా బలంగా చాటి చెప్పినందుకు గాను లాస్లోకు ఈ గౌరవం అందిస్తున్నట్లు నోబెల్ కమిటీ తన ప్రకటనలో పేర్కొంది. ఆయన సాహిత్యం సమ కాలీన ప్రపంచంలోని సంక్లిష్టతలను, మానవ అస్తిత్వ వేదనను వినూత్న శైలిలో
ఆవిష్కరిస్తుందని ప్రశంసించింది.లాస్లో క్రాస్నహోర్కై తన రచనలతో ఆధునిక సాహిత్యంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఇప్పుడు నోబెల్ బహుమతితో ఆయన కీర్తి విశ్వవ్యాప్తమైంది.

## నకిలీ మద్యం పై దుష్ప్రచారం చేస్తే చర్యలు తప్పవు

మొదటి పేజీ తరువాయి

ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో జనార్దన్ రావ్ కు షాపులు ఉన్నాయి. ఎక్సయిజ్ శాఖ ప్రస్తుతం చాలా పకడ్బందీగా మద్యం పాలసీ అమలు చేస్తున్నారని, అన్ని బ్రాండ్స్ మద్యం ప్రస్తుతం అందుబాటులో ఉంది. నకిలీ మద్యాన్ని రాజకీయం చేయాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. సీఎం చంద్రబాబు నకిలీ మద్యం పై విచారణకు ఆదేశాలు ఇచ్చారు. దీనికి జయచంద్రా రెడ్డి ని పార్టీ నుంచి సస్పెండ్ చేశాం అన్నారు. అధికారులు కూడా ఎప్పటి కప్పుడు నిఘా పెట్టాలని సూచించారు. నకిలీ మద్యం పై విచారణ జరుగుతోంది. దుష్ప్రచారం చేస్తే చర్యలు తప్పవు అని ఆయన హెచ్చరించారు. వైఎస్ జగన్ దుర్మార్గపు ఆలోచనతో ఉన్నారు. టెలీ కాన్ఫెరెన్స్ పెట్టి, ఎవరు ఎలా చనిపోయినా నకిలీ మద్యం వల్లే అని ప్రచారం చేయిస్తున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## భారత్-ఆస్ట్రేలియాల మధ్య రక్షణ సహకారం

మొదటి పేజీ తరువాయి

పీటర్ ఖలీల్, జాయింట్ ఆపరేషన్స్ చీఫ్ వైస్ అడ్మిరల్ జస్టిన్ జోన్స్ స్వాగతం పలికారు. తర్వాత రాజ్‌నాథ్ సింగ్, ఆస్ట్రేలియా ఉప ప్రధాన మంత్రి, రక్షణ మంత్రి రిచర్డ్ మార్లెస్‌తో సమావేశమయ్యారు. సమావేశం అనంతరం ఎక్స్ లో పోస్ట్ చేసిన ఆయన, భారత్%-%ఆస్ట్రేలియా రక్షణ సహకారం పై, రక్షణ పరిశ్రమ, సైబర్ రక్షణ, సముద్ర భద్రత, ప్రాంతీయ సవాళ్ల పై సమగ్ర సమీక్ష జరిపామన్నారు. మా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యానికి ప్రాధాన్యతను మళ్లీ ధృవీకరించాము అని తెలిపారు. అలాగే భారత రక్షణ పరిశ్రమ వేగంగా ఎదుగుతోందని, ప్రపంచస్థాయిలో నాణ్యమైన రక్షణ సాంకేతికతను అందించే విశ్వసనీయ దేశంగా భారత్ ఎదుగుతోందని ఆయన పేర్కొన్నారు. భారత్%-%ఆస్ట్రేలియా మధ్య రక్షణ పరిశ్రమ రంగంలో మరింత లోతైన భాగస్వామ్యానికి అవకాశం ఉందని చర్చించామన్నారు. అంతే కాకుండా, సరిహద్దు దాటి జరుగుతున్న ఉగ్రవాదం పై ఆస్ట్రేలియా చూపుతున్న మద్దతుకు ధన్యవాదాలు తెలిపారు. ఇండో%-%పసిఫిక్ ప్రాంతంలో స్వేచ్ఛా, తెరచి, స్థిరమైన భద్రతా వాతావరణం కోసం కలిసి కృషి చేయాలని ఆయన అన్నారు.

## భారత్ చేరుకున్న ఆఫ్ఘనిస్తాన్ విదేశాంగ మంత్రి

మొదటి పేజీ తరువాయి

పర్యటన కావడం గమనార్హం. ఆరోరోజుల పర్యటనలో భాగంగా విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో భేటీ కానున్నారని సంబంధిత వర్గాలు తెలిపాయి. ముత్తాఖీ దారుల్ ఉలూమ్ దేవ్‌బంద్ సెమినరీ, తాజ్ మహల్‌ను సందర్శించనున్నట్లు పేర్కొన్నాయి. న్యూ దిల్లీ చేరుకున్న ఆఫ్ఘన్ విదేశాంగ మంత్రి ముత్తాఖీకి హృదయపూర్వక స్వాగతం తెలుపుతున్నట్లు విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ద్వైపాక్షిక సంబంధాలు, ప్రాంతీయ సమస్యల పై ఆయనతో చర్చలు జరపనున్నామని అన్నారు.

## అమెరికా విధానాలు ఆర్థిక వృద్ధికి దోహదపడాలి

- మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. అమెరికాలోని హడ్సన్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన 16 మంది ప్రతినిధులు గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సమావేశమయ్యారు. వివిధ రంగాలకు చెందిన మేధావులు, బిజినెస్ లీడర్లు ఈ బృందంలో ఉన్నారు. ఇండియా ఫౌండేషన్ సారథ్యంలోని ఈ ప్రతినిధి బృందం భారత్‌లో పలు రాష్ట్రాల్లో పర్యటిస్తోంది. భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, వ్యాపార వాణిజ్య వ్యవహారాలు, విధానాలపై ఈ బృందం దేశంలోని వివిధ రాష్ట్రాల్లో పర్యటించి అభిప్రాయాలు సేకరిస్తోంది.

**తెలంగాణలో అనూహ్య పురోగతి**

“హైదరాబాద్ ఇప్పటికే ఐటీ, ఫార్మా రంగాల పెట్టుబడులకు గమ్యస్థానంగా.. ప్రపంచ నగరంగా అందరినీ ఆకర్షిస్తోంది. పెట్టుబడులు పెట్టేందుకు ప్రపంచ దిగ్గజ కంపెనీలు ఇక్కడికి వస్తున్నాయి. హైదరాబాద్ ఇప్పుడు న్యూయార్క్, టోక్యో, దక్షిణ కొరియాలతో పోటీ పడుతోంది. ప్రపంచ ప్రమాణాలకు దీటుగా ఇక్కడి మౌలిక సదుపాయాలు, తయారీ సామర్థ్యాలు మెరుగ్గా ఉన్నాయి. జీఎస్డీపీ, తలసరి ఆదాయంలో తెలంగాణ అనూహ్య పురోగతి సాధించింది. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దుతాం. 2047 నాటికి 3 ట్రిలియన్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి సాధించాలనేది ప్రభుత్వ లక్ష్యం. భారత్ ఫ్యూచర్ సిటీతో పాటు.. రీజినల్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రైల్, మాన్యుఫాక్చర్ జోన్లు అభివృద్ధి చేస్తున్నాం. డ్రై పోర్ట్ ఏర్పాటు చేసి పొరుగున ఉన్న ఏపీలో మచిలీపట్నం పోర్ట్ వరకు 12 వరుసల గ్రీన్ ఫీల్డ్ హైవే, రైల్ కనెక్టివిటీ ఉండేలా రవాణా సదుపాయాలు విస్తరిస్తున్నాం. హైదరాబాద్-చెన్నై.. హైదరాబాద్-బెంగళూరు బుల్లెట్ ట్రైన్ ప్రతిపాదనలున్నాయి.
హైదరాబాద్‌లో మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును చేపట్టాం. ఈ ప్రాజెక్ట్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడానికి కొత్త ద్వారాలను తెరుస్తుంది. సిటీలో ఇప్పుడున్న మెట్రో రైలును అన్ని ప్రాంతాలకు విస్తరిస్తున్నాం. 30 వేల ఎకరాల్లో హైదరాబాద్‌లో అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీలో అమెరికా పరిశ్రమల భాగస్వామ్యాన్ని, మద్దతును ఆహ్వానిస్తున్నాం. ఇప్పటికే ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో 50 కంపెనీలు హైదరాబాద్‌లో ఉన్నాయి. మొత్తం 500 కంపెనీలు పెట్టుబడులకు ముందుకు రావాలని... ఫ్యూచర్ సిటీలో పాలుపంచుకోవాలని అభిలషిస్తున్నాం” అని సీఎం రేవంత్ వివరించారు.

## స్థానిక ఎన్నికలకు తెలంగాణ హైకోర్టు బ్రేక్...

- మొదటి పేజి తరువాయి

ప్రభుత్వం సమర్పించే కౌంటర్‌పై అభ్యంతరాలు తెలిపేందుకు పిటిషనర్లకు రెండు వారాల గడువు ఇచ్చింది. అనంతరం తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది.షెడ్యూల్ ప్రకారం, రాష్ట్రంలో శుక్రవారం నుంచి స్థానిక సంస్థల ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉంది. అయితే, హైకోర్టు తాజా ఆదేశాలతో ఈ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయింది. దీంతో ఎన్నికల భవిష్యత్తుపై తీవ్ర అనిశ్చితి నెలకొంది. తదుపరి విచారణలో వెలువడే న్యాయస్థానం తీర్పుపైనే ఎన్నికల ప్రక్రియ ఆధారపడి ఉంటుంది.

## చిన్నవయసు నుంచే లైంగిక విద్య బోధించాలి

ధర్మాసనం అభిప్రాయపడింది.విద్యార్థులకు లైంగిక విద్యను తొమ్మిదో తరగతి నుంచి కాకుండా చిన్న వయస్సు నుండే అందించాలని ..యుక్తవయస్సు తర్వాత జరిగే మార్పులపై అవగాహన, తీసుకోవలసిన జాగ్రత్తలు విద్యార్థులకు తెలిపేందుకు అధికారులు దృష్టి పెట్టాలని అని సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది.
పోక్సో యాక్ట్ కింద శిక్ష అనుభవిస్తున్న 15 ఏళ్ల బాలుడికి హైకోర్టు బెయిల్ నిరాకరించినకేసులో దాఖలైన పిటిషన్ నువిచారిస్తున్న సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఆ బాలుడు మైనర్ అని పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు..సెప్టెంబర్‌లో జువెనైల్ జస్టిస్ బోర్డు విధించే షరతులకు లోబడి బెయిల్‌పై విడుదల చేయాలని ఆదేశించింది.విచారణ సందర్భంగా ఉన్నత పాఠశాలల్లో లైంగిక విద్య అమలును వివరిస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలని ఉత్తరప్రదేశ్ రాష్ట్రాన్ని కూడా కోర్టు ఆదేశించింది.

# ఆరు గ్యారెంటీల లాగే, కాంగ్రెస్ 42 శాతం బీసీ రిజర్వేషన్లు కూడా ఓ డ్రామా

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవోపై హైకోర్టు స్టే విధించడం తెలిసిందే. ఈ పరిణామంపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. బీసీలకు రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ డ్రామా ఆడుతోందని, బీసీలను మరోసారి మోసం చేసేందుకు కుట్ర పన్నిందని ధ్వజమెత్తారు. కేవలం ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కాంగ్రెస్ పార్టీ ఇలాంటి ఎత్తుగడలు వేస్తోందని, వారి కుట్రలు ఇప్పుడు పటాపంచలయ్యాయని అన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టినట్లే, ఇప్పుడు 42 శాతం బీసీ రిజర్వేషన్ల పేరుతో మరో డ్రామాకు తెరతీశారని హరీశ్ రావు ఆరోపించారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని, 22 నెలలుగా ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గల్లీలో డ్రామాలు సృష్టిస్తున్నారు తప్ప, అసలు పోరాటం చేయాల్సిన ఢిల్లీలో మౌనంగా ఉన్నారని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలంటే, దానికి చట్టబద్ధత కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని, ఆ దిశగా రేవంత్ రెడ్డి ఎందుకు ఒత్తిడి తేవడం లేదని ఆయన ప్రశ్నించారు.కేవలం స్థానిక సంస్థల ఎన్నికలనుద

ఆలస్యం చేసేందుకే ప్రభుత్వం తూతూమంత్రంగా జీవో ఇచ్చి చేతులు దులుపుకుందని హరీశ్ రావు ఆరోపించారు. “55 ఏళ్ల పాటు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, బీసీ రిజర్వేషన్ల కోసం ఏనాడూ చిత్తశుద్ధితో పనిచేయలేదు. ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలోకి రాగానే బీసీలపై కపట ప్రేమ చూపిస్తోంది. మీకు నిజంగానే బీసీలపై ప్రేమ ఉంటే, మీ జాతీయ నాయకులతో కలిసి ఢిల్లీలో పోరాటం చేయండి. పార్లమెంటులో ఈ అంశంపై చట్టం చేయించి, దాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్పించండి. అప్పుడే బీసీలకు నిజమైన

న్యాయం జరుగుతుంది” అని ఆయన సవాల్ విసిరారు.బీసీల హక్కుల కోసం ఢిల్లీ వేదికగా చేసే పోరాటంలో అఖిలపక్షాలను భాగస్వామ్యం చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఉద్యమ పార్టీగా బీఆర్ఎస్ ఎల్లప్పుడూ బీసీల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, ఈ పోరాటానికి కాంగ్రెస్ పార్టీ కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి డ్రామాలు ఆపి, బీసీల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని హరీశ్ రావు హితవు పలికారు.

# పాక్ కు అమెరికా అత్యాధునిక క్షిపణులు

మొదటి పేజీ తరువాయి

ఛేదించే మధ్యశ్రేణి క్షిపణులివి. భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఈ ఏడాది మేలో యుద్ధ విరమణ తర్వాత భారత్ ని సెత్రువుగా చూపుతూ అమెరికాకు దాయాది దేశం దగ్గరయిన నేపథ్యంలో భారీ ఆయుధ ఒప్పందం కుదిరినట్టు తెలిసింది. ఇదే పని మీద గత జూలైలో పాకిస్థాన్ వాయుసేన చీఫ్ మార్షల్ జహీర్ అహ్మద్ బాబర్ అమెరికాకు వెళ్లారు. ఈ సందర్భంగా కుదిరిన ఆయుధ ఒప్పందాన్ని ధ్రువీకరిస్తూ అమెరికా రక్షణశాఖ నోటిఫికేషన్ జారీచేసినట్టు సమాచారం. ఆ నోటిఫికేషన్‌లో ఏఐఎమ్-120 కొనుగోలుదారుల జాబితాలో తక్కినదేశాలతో పాటు పాక్ పేరును కూడా అమెరికా చేర్చిందంటూ డాన్ పత్రిక ఒక కథనం ప్రచురించింది. ఏఐఎమ్-120 లో సీ 8, డీ అనే రెండు తరాల క్షిపణలున్నాయి. ఇందులో డీ తరహావి అమెరికా సైన్యం వినియోగిస్తోంది. వాటితో పోల్చితే సీ 8 మరింత ఆధునికమైనది. వీటిని తయారుచేసే ఆయుధ సంస్థకు ఇప్పటికే 41.6 మిలియన్ల డాలర్ల విలువైన ఆర్డర్‌ను ఇచ్చినట్టు అమెరికా రక్షణ శాఖ ఈ ఏడాది సెప్టెంబరు 30 న పత్రికలకు విడుదల చేసిన ప్రకటనను ఉటంకిస్తూ డాన్ పత్రిక తెలిపింది. మొత్తం కాంట్రాక్టు విలువ 2.51 బిలియన్ డాలర్లు. తయారీ పూర్తయి ఈ క్షిపణులు పాక్ సహా కొనుగోలు దేశాలకు 2030 మేకు గాని చేరవు. వాటిలో ఎన్ని పాక్ కు అమెరికా ఇవ్వనున్నదనేది స్పష్టత లేదు. అయితే, ఈ సందర్భంగా పాక్ వాయుసేనకు చెందిన ఎఫ్-16 యుద్ధ విమానాలను అమెరికా ఆధునీకరించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎందుకంటే, పాక్ వద్ద ఉన్న యుద్ధ విమానాల్లో ఎఫ్-16 లు మాత్రం ఏఐఎమ్-120 అమరికకు అనువైనవంటూ ఆర్మీ వర్గాలను ఉటంకిస్తూ డాన్ పత్రిక కథనం తెలిపింది. ఈ రకం క్షిపణులను కొన్నింటిని గతంలో పాక్ ఉపయోగించింది. బాలాకోట్ లోని జైషే మహ్మద్ శిబిరాన్ని కూల్చివేసి, పెద్దఎత్తున ముష్కరులను భారత్ మట్టుబెట్టిన నేపథ్యంలో 2019 లో ఈ క్షిపణుల తోనే పాక్ ప్రతిదాడులకు దిగింది. ఇప్పుడు వాటిని పెద్ద ఎత్తునే దాయాది దేశం సమకూర్చుకునేందుకు సిద్ధమవుతున్నట్టు తెలిసింది.

# భారత్-యూకే సహజ భాగస్వాములు

ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చితి పరిస్థితుల్లో భారత్, యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) మధ్య భాగస్వామ్యం ప్రపంచ స్థిరత్వానికి, ఆర్థిక ప్రగతికి ఒక ముఖ్యమైన స్తంభంలా నిలుస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. యూకే ప్రధాని కీర్ స్టార్మర్‌తో గురువారం రాజ్‌భవన్‌లో జరిగిన భేటీ అనంతరం ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో ఇరు దేశాల మధ్య రక్షణ, విద్య, వాణిజ్యం వంటి కీలక రంగాల్లో సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.రక్షణ రంగంలో ఇరు దేశాలు ఒక చరిత్రాత్మక ఒప్పందానికి వచ్చాయి. ఈ ఒప్పందం ప్రకారం, భారత వాయుసేనకు చెందిన ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్లు యూకేలోని రాయల్ ఎయిర్‌ఫోర్స్‌లో శిక్షకులుగా పనిచేయనున్నారు. ఇది ఇరు దేశాల సైనిక సహకారంలో ఒక కొత్త అధ్యాయమని విశ్లేషకులు భావిస్తున్నారు. అదేవిధంగా, విద్యారంగంలోనూ భారీ ముందడుగు పడింది. యూకేకు చెందిన తొమ్మిది ప్రముఖ విశ్వవిద్యాలయాలు తమ క్యాంపస్‌లను భారత్‌లో ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చాయి. ఇటీవలే సౌతాంప్టన్ యూనివర్సిటీ గురుగ్రామ్‌లో తన క్యాంపస్‌ను ప్రారంభించిందని, తొలి బ్యాచ్ విద్యార్థులు ప్రవేశాలు కూడా పొందారని ప్రధాని మోదీ సంతోషం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ అంశాలపై కూడా ఇరువురు నేతలు విస్తృతంగా చర్చించారు. ఉక్రెయిన్, గాజాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలపై చర్చలు, దౌత్య మార్గాల ద్వారా శాంతిని పునరుద్ధరించే ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతు ఇస్తుందని మోదీ పునరుద్ఘాటించారు. ఇండో-పసిఫిక్, పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వం, సముద్ర భద్రతలో సహకారాన్ని పెంచుకోవాలని ఇరు దేశాలు కట్టుబడి ఉన్నాయని తెలిపారు. ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, చట్టబద్ధమైన పాలన వంటి ఉమ్మడి విలువలపై ఇరు దేశాల సంబంధాలు ఆధారపడి ఉన్నాయని మోదీ అన్నారు. యూకేలో స్థిరపడిన 18 లక్షల మంది ప్రవాస భారతీయులు ఇరు దేశాల మధ్య సజీవ వారధిగా నిలుస్తున్నారని, వారి సహకారంతోనే మన స్నేహం మరింత బలపడిందని కొనియాడారు.
సాంకేతికత, ప్రతిభ ఆధారంగా మన భాగస్వామ్యం విశ్వసనీయంగా ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. కొద్ది నెలల క్రితం కుదిరిన సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం (సెటా) తర్వాత యూకే ప్రధాని భారీ వ్యాపార ప్రతినిధి బృందంతో భారత్‌కు రావడం.. ఇరు దేశాల మధ్య ఏర్పడిన కొత్త ఉత్తేజానికి నిదర్శనమని ప్రధాని మోదీ అభివర్ణించారు.

# గత ప్రభుత్వం చేసిన చట్టమే బీసీలకు ఉరితాడైంది

- మొదటి పేజి తరువాయి

రాజకీయంగా కొట్లాడతామని ఉద్ఘాటించారు. రిజర్వేషన్ల జీఓపై స్టే విధిస్తూ హైకోర్టు తీర్పు వెల్లడించిన అనంతరం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తదితరులు గురువారం సాయంత్రం గాంధీభవన్‌లో సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై సమాలోచనలు జరిపారు. అనంతరం విలేకరుల సమావేశంలో భట్టి మాట్లాడారు.

శాస్త్రీయంగా సమగ్ర కుల సర్వే...

“బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంది. భాజపా, భారత రాష్ట్ర సమితిలు అడ్డుకుంటాయని ముందే పసిగట్టి... గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను పరిశీలించాం. న్యాయనిపుణులు, మేధావులు, ప్రజాసంఘాల నేతల సూచనలు, సలహాలు తీసుకుని శాస్త్రీయంగా సమగ్ర కుల సర్వే చేశాం. దానికి అనుగుణంగా రిజర్వేషన్లపై అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి బిల్లును గవర్నర్‌కు పంపించాం.
భాజపా, భారత రాష్ట్ర సమితిలు లోపాయికారీ ఒప్పందంతో బీసీల నోటికాడికి వచ్చిన ముద్దను అడ్డుకుంటున్నాయి. ఆ పార్టీల కుట్రలు, కుతంత్రాలను ప్రజలు, ముఖ్యంగా బీసీలు గమనిస్తున్నారు. ప్రభుత్వం చేపట్టిన సర్వేలో పాల్గొననివారు మా చిత్తశుద్ధిని శంకిస్తూ... బీసీలపై కపటప్రేమ కనబరుస్తున్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులను అడుగుతున్నా... బీసీ రిజర్వేషన్లు 50 శాతం దాటకుండా చట్టం చేసింది మీరు కాదా?” అని భట్టివిక్రమార్క ప్రశ్నించారు. విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ.. ‘గతంలో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం నిర్వహించిన సర్వేను ఎక్కడా ప్రదర్శించలేదు. రికార్డు కూడా లేదు. మేం సమగ్రంగా సర్వే చేశాం... రికార్డు చేశాం... ప్రదర్శించాం. హైకోర్టు ఆర్డర్ కాపీ చేతికి వచ్చిన తర్వాత దాని గురించి మాట్లాడతాం’ అని పేర్కొన్నారు.

**భారత రాష్ట్ర సమితి, భాజపాలు ఎందుకు ఇంప్లీడ్ కాలేదు: మహేశ్‌కుమార్‌గౌడ్**

మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుకు కృతనిశ్చయంతో పనిచేస్తున్నామని... అందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ‘కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో బూటకమంటూ భాజపా, భారత రాష్ట్ర సమితి నేతలు విమర్శించడం హాస్యాస్పదం. గతంలో బీసీ రిజర్వేషన్లను తగ్గించింది... బీసీలను అణగదొక్కింది భారత రాష్ట్ర సమితి కాదా? భారత రాష్ట్ర సమితి, భాజపాలకు చిత్తశుద్ధి ఉంటే హైకోర్టులో ఎందుకు ఇంప్లీడ్ కాలేదు? మేం దిల్లీలో ధర్నా చేసినప్పుడు భాజపా ఎంపీ ఈటల రాజేందర్ ఎందుకు కలిసిరాలేదు? మోదీని ఎందుకు అడగలేదు? బీసీల గురించి మాట్లాడే అర్హత వారికి లేదు. ఆర్.కృష్ణయ్య భాజపా ఎంపీ అయినప్పటికీ బీసీ నేతగా హైకోర్టులో ఇంప్లీడ్ అయ్యారు’ అని ఆయన పేర్కొన్నారు.

# ఇలా నామినేషన్లు.. అలా వాయిదా..!

దీంతో గురువారం ఉదయం నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కావడంతో కొందరు ఆశావహులు నామినేషన్లు కూడా దాఖలు చేశారు. 31 జిల్లాల్లో ఎంపీటీసీల కోసం 103, జడ్పీటీసీ స్థానాలకు 16 మంది నామినేషన్లు వేశారు. ఎంపీటీసీల కోసం అత్యధికంగా భద్రాద్రి జిల్లాలో 17, ఆ తర్వాత నిజామాబాద్?లో 8, రంగారెడ్డిలో 8 నామినేషన్లు దాఖలయ్యాయి. సూర్యాపేట, జనగామ, మంచిర్యాల జిల్లాల నుంచి ఎంపీటీసీల కోసం ఒక్కరు కూడా నామినేషన్ వేయలేదు. మరోవైపు జడ్పీటీసీ స్థానాల కోసం రాష్ట్రవ్యాప్తంగా 16 మంది నామినేషన్లు దాఖలు చేయగా.. అత్యధికంగా సిద్ధిపేట జిల్లాలో 7 నామినేషన్లుఎడ్డాయి.
షెడ్యూల్ ప్రకారం గురు, శుక్ర, శనివారాల్లో అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరించాల్సి ఉండగా, కోర్టు స్టే ఇస్తుందేమోనన్న అనుమానంతో గురువారం చాలామంది నామినేషన్? వేసేందుకు ముందుకురాలేదు. ఈ క్రమంలో గురువారం ఓవైపు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుండగానే.. మధ్యాహ్నం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇచ్చింది. దీంతో ఒక్కసారిగా పరిణామాలు మారిపోయాయి. బీసీ రిజర్వేషన్లపై తదుపరి విచారణను హైకోర్టు 6 వారాలకు వాయిదా వేయడంతో ఆశావహుల ఆశలపై నీళ్లు చల్లినట్లయింది. కాగా, హైకోర్టు జారీ చేసిన ఆదేశాల ప్రకారం ముందుకెళ్తామని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటన విడుదల చేసింది. దీంతో ఎన్నికల ప్రక్రియ తాత్కాలికంగా నిలిచిపోయింది. ఫలితంగా ఎన్నికల కోడ్?కు కూడా బ్రేక్ పడింది.

**ఉదయం హడావుడి.. సాయంత్రం గప్ చుప్..**

బుధవారం హైకోర్టు నుంచి ఎలాంటి స్టే రాకపోవడంతో షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరపాలని స్టేట్?ఎలక్షన్ కమిషన్ నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషన్? రాణికుముదిని జిల్లాల ఎన్నికల అధికారులతో బుధవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్? నిర్వహించారు. ఎన్నికల ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని సూచించారు. దీంతో మొదటి విడతలో 292 జడ్పీటీసీ, 2,964 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లాల వారీగా ఎన్నికల అధికారులు నోటిఫికేషన్ జారీచేసి, ఉదయం నుంచే నామినేషన్ల స్వీకరణ ప్రారంభించారు. ఎంపీటీసీలకు మండల కార్యాలయాల్లో, జిల్లా పరిషత్ ఆఫీస్?ల్లో జడ్పీటీసీ స్థానాలకు నామినేషన్ వేసేందుకు రిటర్నింగ్ ఆఫీసర్లు ఏర్పాట్లు చేశారు. మొదటి ఫేజ్?లో 53 రెవెన్యూ డివిజన్లలో నామినేషన్ల స్వీకరణ ప్రారంభంకాగా.. తొలి విడత ఎన్నికల నోటిఫికేషన్ రిలీజ్ చేయడంతో పాటు ఎంపీటీసీ, జడ్పీటీసీల వారీగా ఓటరు జాబితా ప్రదర్శించారు. ఈ నెల 11వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించి, 15న ఉపసంహరణ గడువు ముగిశాక ఆ రోజున పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రకటించాల్సి ఉంది. ప్లాన్ ప్రకారం అంతా సవ్యంగానే జరుగుతుందని అటు అధికారులు, ఇటు ఆశావహులు భావించారు. అందుకు తగ్గట్లే పల్లెల్లోనూ ఎన్నికల సందడి మొదలైంది.
చాలా చోట్ల రిజర్వేషన్లు అనుకూలంగా రావడంతో ఆశావహులు పోటీకి రెడీ అయ్యారు. నామినేషన్? దాఖలు కోసం అవసరమైన ధ్రువీకరణ పత్రాలు రెడీ చేసుకున్నారు. నేడు, రేపు మంది మార్బాలంతో వెళ్లి నామినేషన్లు దాఖలు చేయాలని గ్రౌండ్? ప్రిపేర్ చేసుకున్నారు. గురువారం ఉదయం అంతా ఎక్కడ చూసినా హడావుడి కనిపించింది. కొందరైతే నామినేషన్ల వేస్తూనే.. కోర్టు తీర్పు కోసం ఉత్కంఠగా ఎదురుచూశారు. కానీ, వారి ఉత్సాహం ఎంతో సేపు నిల్వలేదు. కోర్టు స్టే ఇవ్వడంతో సాయంత్రం పల్లెలన్నీ గప్?చుప్?గా మారాయి. ఆశావహుల్లో నిరాశ అలుముకున్నది.

## జూలూరుపాడు ఎంపీడీవో కార్యాలయంలో పరిశీలిస్తున్న కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహ్మాన్




సి కె న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాథిరాం నాయక్
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండలం స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియను జూలూరుపాడు ఎంపీడీవో కార్యాలయంలో కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ మరియు జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి స్వయంగా పరిశీలించారు

## భారతీయుల చిరకాల వాంఛ వీటో అధికారం . నెరవేర్చిన నరేంద్ర మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు .

బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ .



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 9. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగం గ్రామంలో బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్.

మీడియాతో మాట్లాడుతూ. ఎన్నో సంవత్సరాలుగా భారతీయులు ఎదురుచూస్తున్న. వీటో అధికారం నరేంద్ర మోడీ హయాంలో సాధించడం గొప్ప విషయం అని ఇదిభారతీయులు గమనించాలిఅని. వీటో అధికారం అంటే ఒక నిర్ణయాన్ని చట్టాన్ని లేదా శాసనాన్ని అధికారికంగా నిరోధించే లేదా తిరస్కరించే ప్రత్యేక అధికారం. ఈ అధికారాన్ని కలిగి ఉన్న వ్యక్తి లేదా సంస్థ ఇతర వ్యక్తులు లేదా సంస్థలు తీసుకున్న ఒక నిర్ణయాన్ని చట్టంగా మారకుండా ఆపగలదు. లాటింగ్ భాషలో వీటో అంటే నేను నిషేధిస్తాను అని అర్థం. వీటో అధికారం ఎలా పనిచేస్తుంది అంటే.

నిరోధించే హక్కు ఒక ప్రతిపాదన బిల్లు వంటిది ఆమోదం పొందకుండా నిరోధించడానికి ఈ హక్కును ఉపయోగిస్తారు. శాసన సభ పై నియంత్రణ. ప్రభుత్వములోని కార్యనిర్వాహక శాఖ అధ్యక్షుడు లేదా గవర్నర్ వంటి వారు శాసనసభ ఆమోదించిన బిల్లులను తిరస్కరించడానికి ఈ అధికారాన్ని ఉపయోగిస్తారు. వీటోను అధిగమించడం. కొన్ని సందర్భాలలో శాసనసభ ఒక బిల్లుపై వీటోను ఓవరైడు చేయవచ్చు. అంటే అధిగమించవచ్చు. దీనికి సాధారణంగా రెండు వంతుల సభ్యుల మద్దతు అవసరం. వీటో అధికారం భారతీయుల చిరకాల కోరిక. ఇదిసాధించి పెట్టినా.

భారత ప్రధాని నరేంద్ర మోడీకి శిరసా వంచి ధన్యవాదాలు చేస్తున్నాను అని మాట్లాడినారు.

## భారతదేశానికి వీటో అధికారం లభించడం హర్షించదగ్గ విషయం.

● కొప్పుల యాదిరెడ్డి బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి.



సీకే న్యూస్ వలిగొండ మండలం, ప్రతినిధి బాలరాజు అక్టోబరు 9.
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వర్కుడు పెల్లి గ్రామంలో బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ. ఎన్నో సంవత్సరాలుగా భారతీయులు ఎదురుచూస్తున్న.

వీటో అధికారం నరేంద్ర మోడీ హయాంలో సాధించడం గొప్ప విషయం అని ఇదిభారతీయులు గమనించాలిఅని.

వీటో అధికారం అంటే ఒక నిర్ణయాన్ని చట్టాన్ని లేదా శాసనాన్ని అధికారికంగా నిరోధించే లేదా తిరస్కరించే ప్రత్యేక అధికారం.

ఈ అధికారాన్ని కలిగి ఉన్న వ్యక్తి లేదా సంస్థ ఇతర వ్యక్తులు లేదా సంస్థలు తీసుకున్న ఒక నిర్ణయాన్ని చట్టంగా మారకుండా ఆపగలదు.

లాటింగ్ భాషలో వీటో అంటే నేను నిషేధిస్తాను అని అర్థం.

వీటో అధికారం ఎలా పనిచేస్తుంది అంటే.

నిరోధించే హక్కు ఒక ప్రతిపాదన బిల్లు వంటిది ఆమోదం పొందకుండా నిరోధించడానికి ఈ హక్కును ఉపయోగిస్తారు.

శాసన సభ పై నియంత్రణ. ప్రభుత్వములోని కార్యనిర్వాహక శాఖ అధ్యక్షుడు లేదా గవర్నర్ వంటి వారు శాసనసభ ఆమోదించిన బిల్లులను తిరస్కరించడానికి ఈ అధికారాన్ని ఉపయోగిస్తారు. వీటోను అధిగమించడం. కొన్ని సందర్భాలలో శాసనసభ ఒక బిల్లుపై వీటోను ఓవరైడు చేయవచ్చు. అంటే అధిగమించవచ్చు. దీనికి సాధారణంగా రెండు వంతుల సభ్యుల మద్దతు అవసరం.

వీటో అధికారం భారతీయుల చిరకాల కోరిక. ఇదిసాధించి పెట్టినా.

భారత ప్రధాని నరేంద్ర మోడీకి శిరసా వంచి ధన్యవాదాలు చేస్తున్నాను అని మాట్లాడినారు.

# పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలి



సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాతిరాం నాయక్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మెమోరండం అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరహారం చెల్లించాలి, ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయాలి రుణమాఫీ కాని రైతులకు రుణమాఫీ చేయాలి, యాసంగి సీజన్లో వడ్లకి ఇవ్వాల్సిన బోనస్ డబ్బులు ఇంతవరకు ఇవ్వలేదు వెంటనే ఇవ్వాలి, రైతు కూలీలకు 12,000 ఇంతవరకు ఇవ్వలేదు వెంటనే ఇవ్వాలి, వడ్లు కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి, రైతు భరోసా మూడుసార్లు ఇవ్వాల్సింది ఒక్కసారి ఇచ్చారు మళ్ళీ యాసంగి స్టార్ట్ అవుతుంది కావున వెంటనే రైతు భరోసా డబ్బులు రైతుల అకౌంట్లో వేయాలి. అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ డిమాండ్ చేసినారు.

ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్, జల్లారపు శ్రీనివాస్, గుగులోత్ రమేష్, తెల్లం నరసింహారావు, పైడిపాటి రవీందర్, గొడుగు శ్రీధర్, వందనపు సుబ్బు, నవీన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ చేతికి వీటో.

# చరిత్రలో నిలిచిపోయే విజయం.

బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజ్.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 9. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సంఘం గ్రామంలో బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజ్ మీడియాతో మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటి నుండి చేయలేని పని మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేసి చూపించినారని.

చరిత్రలో నిలిచిపోయే విజయమని.

ఐక్యరాజ్యసమితిలో ఐదు దేశాలకు మాత్రమే శాశ్వత సభ్యత్వం ఇప్పటివరకు ఉన్నదని.

ఆ జాబితాలో ఆరవదేశంగా భారతదేశ శాశ్వత సభ్యత్వం సాధించిందని.

దీనికి మద్దతుగా 146 దేశాలు మనకు మద్దతుగా నిలిచాయని.

మన భారతదేశాన్ని వ్యతిరేకించే చైనా కూడా మనకు సపోర్టుగా నిలబడిందని.

ఇంతటి ఘన విజయాన్ని సాధించడం భారతదేశ చరిత్రలోనే లిఖించదగ్గ రోజు అని. భారతదేశ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన శ్రీ నరేంద్ర మోడీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మాట్లాడినారు.

## బార్ కౌన్సిల్ చైర్మన్ దృష్టికి న్యాయవాదుల సమస్యలు



పలమనేరు, అక్టోబర్ 10, సి కే న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై, పలమనేరు న్యాయవాదులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ ఎం. ద్వారకనాథరెడ్డికి విన్నవించారు.
గురువారం ఆయన పలమనేరు బార్ అసోసియేషన్ ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తన హయాంలో న్యాయవాదులకు సంక్షేమ కార్యక్రమాల విషయంలో దృష్టి సారించి డెత్ బెనిఫిట్స్, మెడికల్ బెనిఫిట్స్ ఈనెల మొదటి తేదీ నుంచి న్యాయవాదులకు అదనంగా పెంచిన బెనిఫిట్స్ అందే విధంగా కృషి చేశానని పేర్కొన్నారు.

న్యాయవాదులు తమకు ఇంటి స్థలాలు కేటాయించాలని, గౌరవ హైకోర్టు సమీపంలో ఒక గెస్ట్ హౌస్ ను నిర్మించి రాష్ట్రవ్యాప్తంగా హైకోర్టుకు వెళ్లే న్యాయవాదులకు తక్కువ అద్దెలో రూములు కేటాయించేందుకు కృషి చేయాలని, 30 సంవత్సరాల ప్రాక్టీస్ పూర్తయిన న్యాయవాదులకు సగం వెల్ఫేర్ ఫండ్ అందేలా చర్యలు తీసుకోవాలని, మిగిలిన సగం వెల్ఫేర్ ఫండ్ ను సదరు న్యాయవాది మృతి అనంతరం కుటుంబ సభ్యులకు అందించాలని కోరారు. న్యాయవాదులకు వయసుతో నిమిత్తం లేకుండా పెన్షన్ అందించాలని కోరారు. బార్ కౌన్సిల్ జమా లెక్కలను ప్రతి బార్ అసోసియేషన్కు సమాచారం అందించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోర్టుల్లో రెగ్యులర్ గా ప్రాక్టీస్ చేయని, కోర్టుకు రెగ్యులర్గా హాజరుకాని న్యాయవాదులను వెల్ఫేర్ ఫండ్ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.

బార్ కౌన్సిల్ చైర్మన్ ను స్థానిక న్యాయవాదులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్. భాస్కర్, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, షరీఫ్, జాయింట్ సెక్రెటరీ ఫామీద్ బాషా, స్పోర్ట్స్ కార్యదర్శి రంజిత్ షా, సీనియర్ న్యాయవాదులు పి. పరమశివప్ప, కే. లక్ష్మీపతి, వి.కె. హారూన్, బి. మోహన్ రెడ్డి, రెడ్డెప్ప శెట్టి, రాజారెడ్డి, జి. కృష్ణమూర్తి, లక్ష్మణ్ రెడ్డి, నారాయణరెడ్డి, అరిఫుల్లా ఖాన్, ఇర్షాద్, రంజిత్, రాజీవ్ గాంధీ, రాజు ల తో బాటు పలువురు మహిళా న్యాయ వాదులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను నిబద్ధతతో వెలుగులోకి తేవాలి.



### జిల్లా ప్రెస్ క్లబ్ ముఖ్య సమావేశం...

### జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రత్న కుమార్ ఆధ్వర్యంలో సమావేశం.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),అక్టోబర్ 09, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షుడు రత్న కుమార్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు రత్నకుమార్ మాట్లాడుతూ ప్రజాసమస్యల పై ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్య పరచడంలో పాత్రికేయులు ప్రధాన భూమిక పోషిస్తున్నారని . రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను ఎలా ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నాయో సమగ్రంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. మీడియా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాలని, ప్రజల సమస్యలను నిబద్ధతతో వెలుగులోకి తేవాలని ఆయన అన్నారు..ఈ సమావేశంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు గోపి, సతీష్, మనోజ్, బాలకృష్ణ, దుర్గాప్రసాద్, రబ్బానీ, రిషి, పాల్గుణ, శ్రీమన్నారాయణ, వాసు, భూపేష్ తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

## సిపిఎం ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధికి పాటుపడండి

కొండపల్లి శ్రీధర్ సిపియం జిల్లా కమిటీసభ్యులు.



సి కె న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాథిరాం నాయక్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం లో సిపిఎం అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని ప్రజానీకానికి సిపియం జిల్లా కమిటీ సభ్యులు శ్రీధర్ పిలుపునిచ్చారు

గురువారంవారం గుండెపుడి లో జరిగిన సిపిఎం ముఖ్యకార్యకర్తల సమావేశం భద్రు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కొండపల్లి శ్రీధర్ పాల్గొని ప్రసంగిస్తూ మండలంలోని గుండెపుడి, పాపుకొల్లు, బేతలపాడు ఎంపీటీసీ స్థానాలకు రేపు నామినేషన్ లు వేయడం జరుగుతుందని, స్థానిక సంస్థలకు స్థానిక పాలన లేకపోవటంతో కనీస మౌళిక సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ ఎన్నికలలో నిరంతరం ప్రజల కోసం పనిచేసే నిజాయితీపరులైన, సిపిఎం అభ్యర్థులు గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి యాసానరేశ్, నాయకులు బి. మధు, చందర్,కనకరత్నం సీతారాములు దానయ్య లక్ష్మణ్,సురేష్ తదితరులు పాల్గొన్నారు

## కూసుమంచి జెడ్పిటిసి బరిలో తెలంగాణ ఉద్యమకారుడు బాదావత్ లక్ష్మణ్ నాయక్



సి కె న్యూస్ ప్రతినిధి:రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూసుమంచి జడ్పిటిసి స్థానానికై తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమకారుడు, విద్యార్థి ఉద్యమ నాయకుడు, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర నాయకుడు బాదావత్ లక్ష్మణ్ నాయక్ బరిలో నిలువనున్నారని సమాచారం.
తెలంగాణ స్వరాష్ట్ర సాధనకై జరిగిన ఉద్యమంలో లక్ష్మణ్ నాయక్ విద్యార్థి నాయకుడిగా చాలా కీలకంగా, చురుకుగా పాల్గొన్నారు. పోలీసుల లాఠీలకు, తూటాలకు, కేసులకు సైతం భయపడకుండా స్వరాష్ట్ర సాధనకై తన జీవితాన్ని సైతం ఫణంగా పెట్టాడు. గిరిజనుల ఎన్నో ఏళ్ళ కల అయిన మా తండాలో మా రాజ్యం అనే నినాదంతో ప్రత్యేక తండాల పంచాయతీ సాధనకై ఎంతో కృషి చేసి సాధించారు. బంజారాల జీవితాల్లో వెలుగు నింపుటకై గిరిజన చైతన్య వేదిక ద్వారా రాష్ట్రమంతట పర్యటించిన సందర్భంలో మన కూసుమంచి మండలంలో గిరిజనుల అనేక సమస్యలపై గళమెత్తారు. ఈ జడ్పిటిసి ఎన్నికల విషయమై వారిని సంప్రదించగా గత 20 సంవత్సరాలుగా ప్రజాక్షేత్రంలో ఉన్నవాడిని, అనేక సందర్భాల్లో కూసుమంచి మండలంలో గిరిజనుల సమస్యలపై జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో వారి సమస్యల పరిష్కారానికి పనిచేసిన అనుభవం ఉన్నదని, ప్రతి గిరిజన తండాల్లో తెలిసినవారు ఉండడం వారితో ప్రత్యేక అనుబంధం ఉండడం కలిసి వస్తుందని తెలిపారు . కూసుమంచి మండల స్థానికుడిగా గిరిజనుల సమస్యలపై పూర్తిగా అవగాహన ఉన్నదని, నేను ప్రత్యక్ష రాజకీయాల్లో ఉండి జడ్పిటిసిగా గెలిస్తే వారికి మరింత సేవలు చేయడానికి వీలవుతుందని తెలిపారు. నా గిరిజన జాతి సేవకుడైన నాకు అవకాశమొస్తే తప్పకుండా పోటీ చేసి గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు..

# ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ హెచ్ ఓ ను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**సి కె న్యూస్ అక్టోబర్ 9 గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:** ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గ నూతనంగా బాధ్యతలు స్విక రించిన స్టేషన్ హౌస్ ఆఫీసర్ కె శ్రీధర్ రావుని మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించడం జరిగినది . ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు

ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ,

ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ,

బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పొడిశెట్టి ప్రతాప్ మాదిగ, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సోంపెల్లి అన్వేష్ మాదిగ, వి హెచ్ పి ఎస్ అధ్యక్షులు మాచెర్ల బాబు మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు ఎండి శామీశోద్దీన్,

మండల ఉపాధ్యక్షులు సింగారపు పవన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు గొల్లపెల్లి అనిల్ మాదిగ,

మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు మాదిగ, బొక్క ప్రేమ్మాదిగ, నక్క ప్రవీణ్ మాదిగ, గబ్బేట సిద్దు మాదిగ, గంగారపు ప్రదీప్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# ఎజిఎం (ఫైనాన్స్) కే. హన సుమలత కి సన్మానం...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 09,** కొత్తగూడెం ఏరియాలో గురువారం న కొత్తగూడెం ఏరియా ఫైనాన్స్ డిపార్ట్మెంట్ నందు ఎజిఎం గా విధులు నిర్వహిస్తూ 31 సెప్టెంబర్ న పదవీవిరమణ పొందిన కే. హన సుమలత కి కొత్తగూడెం ఏరియా జిఎం జిఎం ఎం.షాలెం రాజు పుష్పగుచ్ఛం, శాలువా జ్ఞాపికతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కే. హన సుమలత సింగరేణి ఫైనాన్స్ విభాగములో చేసిన సేవలను గుర్తుచేసుకొని వారు, వారి దగ్గరకు వచ్చిన ఫైల్ ను క్షుణ్ణంగా చదివి, పరిశీలించిన తరువాతే ప్రతి ఫైల్ క్లియర్ చేసే వారిని, వారి దగ్గర క్లియర్ అయిన ఫైల్ క్లియర్ కాకుండా మరలా తిరిగి వచ్చిన సందర్భాలు చాలా తక్కువ అని ఈ సందర్భంగా వారు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలేం రాజు తో పాటు, ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, ఎజిఎం (సివిల్) సిహెచ్.రామ కృష్ణ, డిజిఎం(పర్సనల్) జీ.వి. మోహన్ రావు, డిజిఎం (ఐ ఈ) ఎన్. యోహన్, వికె సిఎం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏం రమేష్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం. వెంకటేశ్వర్లు, ఇతర విభాగాధిపతులు, అధికారులు జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థి ఆత్మహత్య ప్రయత్నానికి కారకులు ఎవరు?

- హైస్కూల్లో ఆత్మహత్య ప్రయత్నం విద్యార్థి చేస్తుంటే సిబ్బంది ఏం చేస్తున్నారు.
- హాస్టల్ వార్డెన్ విద్యార్థి మానసిక పరిస్థితి గమనించని వార్డెన్ పై చర్యలు తీసుకోవాలి.
- సంబంధిత టీచర్లు, వార్డెన్ పై చర్యలు తీసుకోవాలి.
- పి డి ఎస్ యు భద్రాచలం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్, దండుగుల రామచరణ్ డిమాండ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 09,** భద్రాచలం పట్టణంలో ఎస్సీ బాలికల హాస్టల్ లో పదవ తరగతి చదువుతున్న చదువుతున్న విద్యార్థి నీ ఆత్మహత్య ప్రయత్నం చేయడం దారణమని వారు అన్నారు. ఈ ఆత్మహత్య ప్రయత్నం భద్రాచలం గర్ల్స్ హై స్కూల్లో చేస్తుంటే టీచర్లు ఏం చేస్తున్నారో అర్థం కాని పరిస్థితిలో విద్యార్థులు ఉన్నారని వారన్నారు. వార్డెన్, టీచర్లు విద్యార్థుల మానసిక పరిస్థితి తెలుసుకోకుండా విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు తెలుసుకోకుండా వ్యవహరించడం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు మానసికంగా పడుతున్న బాధల పై వారికి అవగాహన కల్పించి చదువులని ముందుకు కొనసాగించాలని విద్యార్థి ఆత్మహత్య ప్రయత్నానికి కారకులనీ కఠినంగా శిక్షించాలని వార్డెన్ క్లాస్ టీచర్లపై చర్యలు తీసుకోవాలని పి డి ఎస్ యు డిమాండ్ చేస్తుంది. విద్యార్థులు చదువును కొనసాగించాలంటే హాస్టల్లో సరైన సౌకర్యాలు లేకపోవడం వల్ల వారు ఇబ్బందికి గురై తల్లి దండ్రులకు చెప్పు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు హాస్టల్ వార్డెన్ పై జరిగిన ఘటనపై విచారణ చేసి కారుకులైన వారిని శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

# సుప్రీం కోర్ట్ దళిత సీజేఐ గవాయి పై జరిగిన దాడిని కండించిన ఎమ్మార్పీఎస్ నాయకులు.



**సి కె న్యూస్ అక్టోబర్ 9 గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**

దళితుల పై దాడులు చేయటం సరైనది కాదు సిగ్గుచేటుగా భావిస్తున్నాం .బొడ్డు దయాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు.

ధర్మసాగర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపెల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించడం జరిగినది,

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బొడ్డు దయాకర్ మాదిగ పాల్గొని మాట్లాడుతు, ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో దళితుల పై అనేక రకాలుగా దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, హత్యచారాలు, జరుగుతున్నాయని, ప్రభుత్వాలు, పాలకులు మాత్రం చూసి చూడనట్లుగ నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహారిస్తున్నారు అందుకు నిదర్శనమే మొన్నటికి మొన్న ఇద్దరి దళితుల పై జరిగిన దాడులు అన్నారు.

సుప్రీం కోర్టు దళిత సిజెఐ చీఫ్ జస్టిస్ అఫ్ ఇండియా, గావాయ్ పై చెప్పుతో దాడి, తెలంగాణ రాష్ట్రంలో దళిత మంత్రి అడ్లురి లక్ష్మణ్ పై మాటల దాడి జరిగినది,

నిత్యం భారత దేశంలో ఏదో ఒక ప్రాంతంలో దాడులు జరుగుతూనే ఉన్నాయి పైకి మాత్రం దళితులకు అన్నీ ఉన్నాయి అంటున్నారు . దాడులు మాత్రం తప్పడం లేదు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితులపై దాడులు జరగకుండా బలమైన చట్టాలు తీసుకురావాలని ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఉద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పొడిశెట్టి ప్రతాప్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపల్లి అన్వేష్ మాదిగ, వీహెచ్పీఎస్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు మాదిగ, ఎం.ఎస్.పి మండల అధ్యక్షులు ఎండి శంషుద్దీన్ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు సింగాపురం పవన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు గొల్లపల్లి అనిల్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు, బొక్క ప్రేమ్, నక్క ప్రవీణ్, గబ్బెట సిద్దు, గంగారపు ప్రదీప్, టిల్లు, తదితరులు పాల్గొన్నారు.

# డిపిఓ రాంబాబును మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ప్రెస్ క్లబ్

- డిపిఓ ని సన్మానించిన జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్నకుమార్
- అక్రమ నిర్మాణాలపై డిపిఓ కు వినతి పత్రం అందజేసిన జిల్లా ప్రెస్ క్లబ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 09,** కొత్తగూడెం ఐ డి ఓ సి కార్యాలయంలో నూతన జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు ను మర్యాద పూర్వకంగా కలుసుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు రత్నకుమార్. ఈ సందర్భంగా జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా డిపిఓ రాంబాబును సత్కరించారు. ఈ సందర్భంగా పంచాయతీ అధికారి రాంబాబు మాట్లాడుతూ మీడియా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తేవడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు లక్ష్మీదేవి పల్లి అన్నపురెడ్డిపల్లి ములకలపల్లి తదితర మండలాల్లో గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ గిరిజనేతరులు నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాల ను నిలుపుదల చేయాలని గిరిజన చట్టాలను అతిక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సభ్యులు అందజేశారు. సానుకూలంగా స్పందించిన డిపిఓ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలపై తగు చర్యలు తీసుకుంటామని వారన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ లు సుధీర్ కుమార్ భద్రాచలం ప్రభాకర్ కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# మొగిలిపాకలో ఉన్న పాఠశాలకు పెయింటింగ్ వేయించిన దాత. ముద్దసాని సర్వోత్తమ రెడ్డి.

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 9.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని మొగిలి పాక గ్రామంలో ఉన్న మండల పరిషత్ ఉన్నత పాఠశాల లోని గదులు అన్నిటికీ సేవా దృక్పథంతో ముందుకు వచ్చి పెయింటింగ్ వేయించిన దాత ముద్దసాని సర్వోత్తమ రెడ్డికి గ్రామస్తులు ఉపాధ్యాయుల సిబ్బంది ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.

ప్రతి గ్రామంలో కొంత మేరకు ధనవంతులు ఉంటారు సేవ చేసే గుణం ఆర్థిక సహాయం చేసే గుణం కొంతమంది వాళ్ళలోనే ఉంటుందని గ్రామంలో ఉన్న స్కూలు కు పెయింటింగు పోయి శిథిలావస్థగా కనిపిస్తుండడం వలన గ్రామ నాయకులు ఊరు మీద ప్రేమ గల వ్యక్తి సేవా గుణం గల వారు ముద్దసాని సర్వోత్తమ రెడ్డి స్కూలు పాఠశాల గదులన్నిటికీ పెయింటింగ్ వేయిస్తానని దాతగా ముందుకు వచ్చి పెయింటింగ్ వేయించడం జరిగింది.

. గ్రామ ప్రజలు ఉపాధ్యాయ సిబ్బంది ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

మీడియా ద్వారా మామిడి సత్తిరెడ్డి మాట్లాడుతూ.

మొదటగా స్కూలు ప్రారంభం అయినప్పుడు విద్యార్థులు ఇద్దరు మాత్రమే ఉండేవారు ఇప్పుడు హెడ్మాస్టరు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఇంటింటికి తిరుగుతూ పాఠశాలను అభివృద్ధిని చేయాలని ప్రతి నాయకుని కలుసుకొని పాఠశాలకు విద్యార్థులు వచ్చే ప్రయత్నం చేయడం వలన ఇప్పుడు 45 మంది వరకు విద్యార్థులు ఉండడం చాలా సంతోషంగా ఉన్నదని పాఠశాల అభివృద్ధికి ఇంకా గ్రామంలో ఎవరైనా సేవా దృక్పథంతో దాతలుగా వచ్చి అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరినారు.

ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ కృష్ణయ్య పాఠశాల సిబ్బంది గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# మహిళలు వృత్తి విద్యా కోర్స్ లను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలి

- జీఎం (పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ .



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),అక్టోబర్ 09,** కార్పొరేట్ ఏరియాలోని సింగరేణి సేవా సమితి అధ్వర్యంలో గురువారం బాబు క్యాంప్, ఎన్.కే.నగర్ మహిళలకు ఉచిత మగ్గం వర్క్, టైలరింగ్ శిక్షణా తరగతులను కొత్తగూడెం పరిసర ప్రాంత మహిళలకు ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ క్లాసులను జిఎం (పర్సనల్) వెల్ఫేర్ %ఆ% సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ మరియు సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి సేవా సమితి ముఖ్య ఉద్దేశం ఉద్యోగ కుటుంబ మహిళలు ప్రాజెక్టు ప్రభావిత పరిసర ప్రాంత మహిళలు ఆర్థికముగా ఎదిగి ఉపాధి పొందాలని, కావున సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి విద్యా కోర్సులను నిర్వహిస్తున్నామని దీనిని సక్రమంగా ఉపయోగించుకొని, క్రమం తప్పకుండా హాజరై, కోర్సు పూర్తి చేసి మంచి శిక్షణ పొంది వృద్ధిలోకి రావాలని కోరారు. ఇందులో భాగంగా బాబు క్యాంప్, ఎన్.కే.నగర్ మహిళలకు ఉచిత మగ్గం వర్క్, టైలరింగ్ శిక్షణా తరగతులను సింగరేణి స్కూల్ నందు కొత్తగూడెం పరిసర ప్రాంత మహిళలకు 6 నెలల పాటు నిర్వహించబోయే ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ క్లాసులను ప్రారంభించు కుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ముఖ్యంగా ఈ యొక్క వృత్తి విద్యా కోర్సులు చాలా విలువైనవని శ్రద్ధగా నేర్చుకోవాలని కోరారు. ఈ వృత్తి శిక్షణ అనంతరం నిర్వహించే పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయ-హైదరాబాద్ వారిచే సర్టిఫికెట్లు కూడా అందచేయబడునని, ఈ వృత్తి శిక్షణా కోర్సులు నేర్చుకున్న మహిళలు తాము నేర్చుకున్న వృత్తి శిక్షణ ద్వారా యూనిట్లను నెలకొల్పుకొని తమతో పాటు మరికొందరికి జీవనోపాధి కల్పించాలని, అదే విధముగా తాము తయారు చేసిన వాటిని హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ నందు స్టాల్స్ ఏర్పాటు చేసుకొని విక్రయించేందుకు కూడా సింగరేణి సంస్థ సహాయం చేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎం (పర్సనల్) వెల్ఫేర్ మరియు సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ తో పాటు డిజిఎం (పర్సనల్) కేసా నారాయణరావు, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద రావు, సేవా కొ ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్, సేవా సెక్రెటరీ మాధవీ స్వర్ణ లత, సేవా కో -ఆర్డినేటర్లు కే.సుజాత, పుష్ప, సంధ్య, పద్మావతి, శిక్షకులు ఇతర సేవా సభ్యులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కు బాధిత కుటుంబంతో కలిసి వినతి పత్రం అందజేత,కొండి స్వామి




**అక్టోబర్ 09 (సీ కే న్యూస్) చేగుంట /** చేగుంట మండలం పొలంపల్లి గ్రామానికి చెందిన, కొండి లక్ష్మి, భర్త కొండి అంజయ్య, బాధ్యత కుటుంబానికి ఒక ఎకరం భూమిని సర్వేనెంబర్ 97 లో సర్వే చేసి బాధిత కుటుంబానికి ఆర్డర్ కాపీ ఇచ్చి పట్టా పాస్ బుక్ త్వరగా ఇవ్వాలని చేగుంట ఎమ్మార్వో కి వినతి పత్రం, ఎమ్మార్వో మాట్లాడుతూ త్వరలోనే పై ఆఫీసర్ ఆఫీసర్ ఆదేశాల బాధిత కుటుంబానికి న్యాయం చేస్తాం అంతేలే వేశారు

ఈ కార్యక్రమంలో మాల మానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కొండి స్వామి దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు

# విప్లవాన్ని యువతకు పరిచయం చేసిన వీరుడు వర్ధంతి.

- "చే"పేరులోనే ఉత్తేజం, చైతన్యం ప్రవహిస్తుంది.
- అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 09,** గెరిల్లా పోరాట యోధుడు చేగువేరాను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో గురువారం 58వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో చేగువేరా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తూ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్. మాట్లాడుతూ సామ్రాజ్యవాదం పెట్టుబడి దారి వర్గ దోపిడీ నుంచి ప్రజలను విముక్తి చేయాలని జీవించినంత కాలం పరితపించేవారు చే. అంతర్జాతీయ శ్రామిక వర్గ పోరాటాలకు ఊపిరిలుధిన చే. ఇందుకు గెరిల్లా సాయుధ పోరాటమే మార్గంగా ఎంచుకున్నాడు

చేగువేరా అసలు పేరు ఎర్నెస్టో గువేరా సెల సెర్నా అయన 1928జూన్ 14న అర్జెంటీనాలోని రోజూరియా పట్టణంలో జన్మించారు "చే" 2 ఏళ్ళ వయసులోనే ఆస్తమా వ్యాధితో అనేక ఇబ్బందులు పడ్డాడు తల్లితండ్రులు చిన్నప్పటి నుండే విప్లవకారుల జీవిత చరిత్రలను వీర గాధలను బోధించేవారు తల్లితండ్రుల విప్లవ మార్గం చే పైన ప్రభావం చూపింది క్యూబా రష్యా కొరియా ఉక్రెయిన్ రొమేనియా బల్గేరియా చైనా వంటి దేశాల కమ్యూనిస్టు యోధులకు చేగువేరా పోరాటం ఆదర్శం అయింది అందుకే జీవిత చరిత్రను తమ పాఠ్యపుస్తకాల్లో బోధిస్తుంది బొలీవియా సైనిక నియంతకు వ్యతిరేకంగా పోరాడుతూ ప్రాణాలర్పించినచే యువతకు ఆదర్శం కావాలని శ్రామిక వర్గ ప్రజల పట్ల శ్రమ దోపిడీ పట్ల చైతన్యవంతమైన నాయకులుగా యువకులుగా సమాజాన్ని అధ్యయనం చేయాలని చే నిరంతర పోరాట స్ఫూర్తిని పూనికిపుచ్చుకొని చే ఆశయ సాధనకు కృషి చేయాలని అజిత్ అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన్ జిల్లా సమితి సభ్యులు రాజ్ కమల్ కళ్యాణి వనిత పూజిత సింధు మహేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు....

## ఆరూర్ లో ఉన్న హెల్త్ సెంటర్ కు ఇన్ వేటర్ బ్యాటరీ ఇప్పించిన దాత ఎండి సుల్తాన్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 9.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూరు గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సెంటర్లో కరెంటు పోతే ఇబ్బందుల వలన పేషెంట్లు అనేక ఇబ్బంది జరగటం చూసినా గ్రామ దాత ఎండి సుల్తాన్ సొంత నిధులు కేటాయించి. లైటు ఇబ్బంది ఉండవద్దని ఇన్వెటర్ బ్యాటరీ ఇప్పించినారు. గతంలో కూడా హెల్త్ సెంటర్కు జిరాక్స్ ఒక బీరువా ఏర్పాటు చేసినారు గ్రామ ప్రజలు వైద్య సిబ్బంది ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సిస్టర్ శోభ రాణి ఎం ఎల్ హెచ్ పి సిజును సంధ్య ఆశలు పాల్గొని దాతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

## చింతకాని జెడ్పిటిసి స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కొప్పుల గోవిందరావు



**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క సూచనల మేరకు, చింతకాని జెడ్పిటిసి స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా లచ్చగూడెం గ్రామానికి చెందిన కొప్పుల గోవిందరావును పార్టీ తరఫున ప్రకటించినట్లు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు తెలిపారు

## చింతకాని జెడ్పిటిసి స్థానానికి సిపిఐ అభ్యర్థి కొండపర్తి గోవిందరావు



**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చింతకాని మండల సమితి సమావేశంలో చింతకాని జెడ్పిటిసి స్థానానికి మరియు 6 ఎంపీటీసీ స్థానాలు పోటీ చేయడానికి సిపిఐ పార్టీ నిర్ణయించడం జరిగింది చింతకాని జడ్పిటిసి స్థానానికి సిపిఐ పార్టీ అభ్యర్థిగా రాఘవపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొండపర్తి గోవిందరావును ఎంపిక చేసింది సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు ఒక ప్రకటన

# చల్లారిన రాజకీయ వేడి

**మధిర నియోజకవర్గంలో ఎన్నికల హడావిడి సద్దుమణిగింది**

**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.** మధిర నియోజకవర్గంలో ఎగిసిపడిన రాజకీయ ఉత్సాహం ఇప్పుడు సడెన్‌గా చల్లారిపోయింది. మండలాల్లో రాజకీయ నాయకులు ఒక్కసారిగా శాంతించినట్లుగా కనిపిస్తున్నారు. అప్పటివరకు పొత్తులు, ఎత్తులు, అభ్యర్థుల ఎంపికలపై మల్లగుల్లాలు పడిన రాజకీయ నేతల హడావిడి, వర్షం వచ్చి ఆగినట్టుగా తక్షణమే క్షీణించింది.

**ఎన్నికల వాతావరణం మూగబోయింది**

మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు ఉత్సాహంగా సాగిన ఎన్నికల చర్చలు, వ్యూహ రచనలు, సభా చట్రాలు ఒక్కసారిగా ఆగిపోవడంతో రాజకీయ వాతావరణం మూగబోయింది. "హమ్మయ్య, భలే పని అయింది" అంటూ కొందరు ఊపిరి పీలుస్తుండగా, మరికొందరు మాత్రం "ఇంతలోనే ఉత్సాహం ఆగిపోవడం బాధకరం" అంటూ వ్యాఖ్యానిస్తున్నారు.



**కోర్టు స్టే ప్రభావం**

ఎన్నికల ప్రక్రియపై కోర్టు విధించిన స్టే కారణంగా రాజకీయ వేడి తాత్కాలికంగా చల్లారిపోయింది. కనీసం నెలరోజుల పాటు ఈ హడావిడి కి బ్రేక్ పడినట్లే అయింది. పక్షానికీ, ప్రతిపక్షానికీ ఇది అనూహ్య విరామం లాంటిదిగా మారింది.

## చంద్రపూరీ ఎక్స్టెన్షన్ రోడ్ పనుల కోసం కలెక్టర్ గారిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :** కాప్రా డివిజన్ పరిధిలోని చంద్రపురి ఎక్స్టెన్షన్ లో 24 లక్ష రూపాయల నిధులతో మంజూరు ఐన సి సి రోడ్డు నీ ప్రభుత్వ స్థలం వుండడంతో ఎమ్ ఆర్ ఓ రోడ్డు పనులు ఆపడం జరిగింది. వెంటనే ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారి చోరువతో ఈ రోజు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ మనూ చౌరది ఐఏఎస్ గారిని కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరిగింది. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని త్వరలోనే రోడ్డు పనులను ప్రారంభిస్తానని అధికారులు తొందరగా పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, కాలనీ అధ్యక్షులు సంతోష్ , నాగేశ్వర్ రావు, బద్రయ్య, రామకృష్ణ రెడ్డి, దామోదర్ , కాలనీ వాసులు మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, కేఎస్ జవహర్ ను కలిసిన బిజెపి నాయకులు.



**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.**

ఎర్రుపాలెం మండలం తక్కెళ్ళపాడు గ్రామంలో ఒక ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ని మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిడిపి నాయకులు, మాజీ మంత్రివర్యులు, ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి ఖమ్మం జిల్లా కార్యదర్శి కుంచం కృష్ణారావు, జిల్లా బిజెపి నాయకులు దేవరకొండ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## పారదర్శక పరిపాలన కోసం ఆర్‌టీఐ చట్టం ప్రభావవంతంగా అమలు కావాలి- జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 09,** తెలంగాణ సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) 20వ వార్షికోత్సవ వేడుకలు గురువారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై ఆర్‌టీఐ 2025 విజేతలకు బహుమతులు అందజేశారు.

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఐడీఓసీ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ వేడుకలను ప్రత్యక్ష ప్రసారం ద్వారా జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ జిల్లా అధికారులతో కలిసి వీక్షించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ు సమాచార హక్కు చట్టం ప్రజలకు పారదర్శక పరిపాలన అందించేందుకు కీలక సాధనం. ప్రజల అభ్యర్థనలపై సమాచారం త్వరితగతిన, సమగ్రంగా అందించాలనే దిశగా ప్రతి అధికారి కృషి చేయాలి అని అన్నారు.

ఆర్‌టీఐ చట్టం ద్వారా సమాచారాన్ని వేగంగా, నిష్పాక్షికంగా అందించాలనే సంకల్పంతో జిల్లా అధికారులు ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో ఐ డి ఓ సి కార్యాలయం నుంచి సిపిఓ సంజీవరావు, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, డి సి ఓ రుక్మిణి, ఏడి ఫిషరీస్ ఇంతియాజ్ ఖాన్, అడిషనల్ డి ఆర్ డి ఓ రవి, పౌరసరఫరాల మేనేజర్ త్రినాథ్ బాబు, భూగర్భ జలాల శాఖ అధికారి రమేష్, పరిశ్రమల శాఖ మేనేజర్ అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చేగుంట విద్యుత్ కేంద్రంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం



**అక్టోబర్ 09 (సీ కే న్యూస్) చేగుంట** :చేగుంట మండల కేంద్రంలో 132/33 సబ్ స్టేషన్ లో, మరమ్మతుల కారణంగా శుక్రవారం రోజున విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ సంపత్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఉదయం 10గంటల నుండి చేగుంట మండలంలో ఆర్ ఎస్ జి , పైయినీర్ ,చంద్రంచల్ ,చేగుంట మండల కేంద్రం లోని చేగుంట ,బోనాల ,అనంత సాగర్ 33%ఖఎ% లైన్లు అదేవిధంగా చేగుంట,అనంతసాగర్,కర్నాల్ పల్లి,చందాయ్ పేట,గొల్లపల్లి,కసాన్ పల్లి సబ్ స్టేషన్, పరిధిలోని వీళ్ళజ్ ,ఇండస్ట్రియల్ , అగ్రికల్చర్ ఫీడర్లకు ఉదయం 10 గంటల నుండి మ:4:00గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. దీనికి గాను చేగుంట పట్టణ,మండల ప్రజలు సహకరించలని ఏఈ సంపత్ కుమార్ తెలిపారు.

# అన్నదానం పరమోన్నత దానం.

**దేవి నవరాత్రుల పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ రామవరం ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 09,** మహా అన్నప్రసాద కార్యక్రమాలు మనలో ఐక్యతను, ప్రేమాభిమానాలను పెంపొందించడంలో దోహద పడతాయని. సింగరేణి ప్రాంతంలో కార్మికుల ఐక్యతకు ఇవి నిదర్శనాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శాలెం రాజు అన్నారు.

దేవి నవరాత్రుల పర్వదినాలను పురస్కరించుకొని సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని రుద్రంపూర్ ఎస్ అండ్ పిసి డిపార్ట్మెంట్ కార్యాలయంలో లో నెలవైవున్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం ప్రాంగణంలో ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఉదయం మొదలైన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

అమ్మవారి కృపకు కృతజ్ఞతగా ప్రతి సంవత్సరం నవరాత్రులలో అన్నదానం నిర్వహించడం ఆనవాయితీగా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. భక్తులకు ప్రసాదంగా వడ్డించిన అన్నసమయాల్లో శుద్ధత, నాణ్యతకు పెద్ద పీట వేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించి అనంతరం ప్రసాదం స్వీకరించారు.

ఈ యొక్క కార్యక్రమంలో ఎస్ ఓటు జిఎం కోటి రెడ్డి , ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ . అభిలాష్, సివిల్ ఏజీఎం సిహెచ్ రామకృష్ణ, ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ గట్టయ్య జూనియర్ ఇన్స్పెక్టర్ టి. వెంకటేశ్వర్లు , సీనియర్ అసిస్టెంట్ మోహన్ రెడ్డి , జమేదర్ జయరాజు , కే కుమార్ , ఎఐటియుసి ఫిట్ సెక్రటరీ జితుకు రాంబాబు , ఏరియా ఇంటెలిజెన్స్ మల్లికార్జున్, జనార్ధన్, టెంపుల్ కమిటీ పిట్టల చంద్రమోహన్ సీతారాం , రమేష్ బాబు ,కోడి నవీన్ , విజయ కుమార్ , లక్ష్మణ్ రావు , వాసిరెడ్డి సురేష్ , సురేష్ , ప్రైవేటు సూపర్వైజర్ సుంకరి శ్రీనివాస్ , గుళ్ళ ఈశ్వరరావు , ప్రైవేట్ గార్డ్మ్ కిరణ్ , బానోత్ కృష్ణ , బానోత్ రవి , చిలక నాగేష్ , ఆర్ మురళి , ఏరియా అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



## కూడేరు సీఐ రాజు పచ్చ చొక్కా వేసుకుంటే మంచిది

**వైయస్ఆర్‌సీపీ నేత, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి ఫైర్**

**అనంతపురం:(సీ కే న్యూస్)** అనంతపురంలోని పోలీసు ?స్టేషన్‌ను టీడీపీ కార్యాలయంగా మార్చిన కూడేరు సీఐ రాజు ఖాకీ చొక్కా తీసేసి పచ్చ చొక్కా వేసుకుంటే మంచిదని వైయస్ఆర్‌సీపీ నేత, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి మండిపడ్డారు. టీడీపీ కండువాలు వేసుకుంటేనే ఫిర్యాదు తీసుకుంటానని సీఐ చెప్పటం హేయమైన చర్య అని ధ్వజమెత్తారు. కూడేరు సీఐ తీరును ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..'వైయస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలపై సీఐ రాజు వేధింపులకు పాల్పడుతున్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ తొత్తుగా కూడేరు సీఐ రాజు వ్యవహరిస్తున్నారు. టీడీపీ కండువాలు వేసుకుంటేనే ఫిర్యాదు తీసుకుంటానని చెప్పటం హేయమైన చర్య. కూడేరు సీఐ రాజు ఖాకీ చొక్కా తీసేసి పచ్చ చొక్కా వేసుకుంటే మంచిది. మంత్రి పయ్యావుల కేశవ్ వర్గీయులు పేకాట క్లబ్బులు నిర్వహిస్తున్నారు. ఉరవకొండ నియోజకవర్గంలోని సీఐ, ఎస్ఐలకు ముడుపులు ఇస్తున్నారు. మంత్రి పయ్యావుల లంచాలకు అలవాటు పడ్డ సీఐ రాజు.. వైయస్ఆర్‌సీపీ నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారు. కూడేరు సీఐ రాజుపై ఎస్పీ, డీఐజీకి ఫిర్యాదు చేస్తాం. కూడేరు సీఐ రాజును వెంటనే సస్పెండ్ చేయాలి' అంటూ విశ్వేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు.

# నిర్దిష్ట గడువు లోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి...



- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనుల పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం,** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్దిష్ట గడువు లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

గురువారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్మాణ అభివృద్ధి పనులపై మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తికి చర్యలు చేపట్టాలన్నారు. ఇటీవల వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు చేస్తున్న పనులను ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో నాణ్యత ను పర్యవేక్షించాలని, పనులలో లోపం కనిపిస్తే ఉపేక్షించబోమని తెలిపారు. ప్రకాశ్ నగర్, గాంధీనగర్, ద్వారకనగర్, చర్చి కాంపౌండ్ రోడ్, శ్రీనివాసనగర్ ప్రాంతాల్లో పూర్తికాగా, ఎన్ఎస్పీ క్యాంపు, కొత్త బస్టాండ్, తెలంగాణ తల్లికూడలి ప్రాంతాల్లో కొనసాగుతున్న పనుల ఫోటోలను కలెక్టర్ పరిశీలించారు.

ఖమ్మం నగరం అందంగా ఉంటేనే జిల్లా అభివృద్ధి కనబడుతుందని అన్నారు. సెంటర్ డివైడర్లు, సర్కిల్ లకు రంగులు వేయాలని, ప్రమాదాల సూచికలు పెట్టాలని అన్నారు. నూతన టెక్నాలజీ తో నగరంలో గుంతలు పూడిచివేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష లో మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు రంజిత్, కృష్ణలాల్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు..

**స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు క్రిష్ణ ఆదిత్య**

**ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్ తో కలిసి సంబంధిత నోడల్ అధికారులతో సమీక్షించిన ఎన్నికల పరిశీలకులు**



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** జిల్లాలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు క్రిష్ణ ఆదిత్య అన్నారు.

కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్నికల పరిశీలకులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి సంబంధిత నోడల్ అధికారులతో గురువారం ఎన్నికల నిర్వహణపై సమీక్షించారు.

ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు క్రిష్ణ ఆదిత్య మాట్లాడుతూ గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎక్కడైనా కోర్టు కేసులు నమోదు అయ్యాయా, రీపోల్ జరిగిందా వంటి అంశాలను పరిశీలించి రిపోర్టు అందించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ సంపూర్ణంగా అందించాలని అన్నారు. ప్రతి అధికారి ఎన్నికల నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది తప్పనిసరిగా శిక్షణ కార్యక్రమాలకు హాజరయ్యేలా చూడాలని అన్నారు.

పోలింగ్ ప్రక్రియ పర్యవేక్షణకు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, పోలింగ్ ప్రక్రియ వెబ్ కాస్టింగ్ లేదా సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించేలా చూడాలని అన్నారు. స్ట్రాంగ్ రూమ్ , కౌంటింగ్ ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండేలా చూడాలని అన్నారు. బ్యాలెట్ పేపర్ ముద్రణకు చర్యలు తీసుకోవాలని, అవి ఎట్టి పరిస్థితుల్లో బయటకు పోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యం లో ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలన్స్ బృందాలు మరింత విస్తృతంగా విధులు నిర్వహించాలని అన్నారు.

సమీక్ష లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మొదటి విడతలో 149 ఎంపిటిసి, 10 జడ్పిటిసి స్థానాలకు ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ అధికంగా ఉంటుందని, అధికారులు నిబంధనల పట్ల అవగాహన లేని పక్షంలో విధుల నిర్వహణ కఠినతరం అవుతుందని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది తమ హక్కులు, బాధ్యతలు సంపూర్ణంగా తెలిసి ఉండాలని, ప్రతి రూల్ పొజిషన్ పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమైన రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు, ఇతర సిబ్బందికి రెండు దఫాలుగా శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా అందించామని కలెక్టర్ తెలిపారు. ట్రైనింగ్ కు హాజరు కాని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేశామని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి మండలానికి ఒకటి చొప్పున మొత్తం 20 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, 15 స్టాటిక్ సర్వీసెస్ బృందాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఉన్న 713 పోలింగ్ లొకేషన్స్ లలో సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ లో కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియ ను పూర్తి స్థాయిలో మానిటరింగ్ చేసేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు.

స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రం, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటుకు అవకాశం ఉన్న భవనాలను పరిశీలించడం జరిగిందని, బ్యాలెట్ పేపర్ ను పకడ్బందీగా ముద్రణ చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. మీడియా సెంటర్ ఏర్పాటు చేసి ఎప్పటి కప్పుడు ఎన్నికలకు సంబంధించిన విషయాలు మీడియాకు తెలిసేలా చర్యలు చేపట్టామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రిపోర్టింగ్ పక్కాగా జరిగేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు.

ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ప్రచార ఖర్చుల మానిటరింగ్ ప్రక్రియ నిబంధనల ప్రకారం జరగాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ సందర్భంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై తదుపరి చర్యలు తీసుకునేందుకు వీలుగా కంట్రోల్ రూమ్, అవసరమైన అకౌంటింగ్ బృందాలు, స్టాటిక్ సర్వేలెన్సు, వీడియో సర్వేలెన్సు, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేశామని అన్నారు.

ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య , డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, ఆర్డిఓ వెంకట రమణ, సిపిఓ ఏ. శ్రీనివాస్, జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్, డి.వై.ఎస్.ఓ. సునీల్ రెడ్డి, డిసిఓ గంగాధర్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జిల్లా వ్యవసాయ అధికారి జి. పుల్లయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు లో రాత్రి కురిసిన వర్షానికి తిరుమల కాలనీ జలమయం





- కాలనీ ఇళ్ళన్ని నీళ్లలోనే,
- ఇళ్ళల్లోకి, ఇళ్ళ ముందుకు విషసర్పాలు
- పిల్లలు పాఠశాల కు వెళ్ళలేని పరిస్థితి.
- భయాందోళనలో కాలనీవాసులు..
- శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీ వాసుల ఆవేదన.

**సీ కే న్యూస్ ప్రతినిధి,ఎమ్మిగనూరు టౌన్, అక్టోబర్ 09,** రాత్రి కురిసిన వర్షానికి కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక నీళ్ళలో తిరుమల కాలనీ నీళ్ళలో తెలియాడుతూ, కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీ వాసులు ఇందిరమ్మ, పద్మావతి, కవిత, మాధురి, ఎస్. ఆంజనేయులు, లక్ష్మన్న, నారాయణ, తాయప్ప తదితరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం వారు మీడియా తో మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలనుండి ఏ చిన్నపాటి వర్షం వచ్చిన కాలనీ మొత్తం నీటిలో తెలియాడుతూ, బయటకు రాలేని పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. గతం లో ఇక్కడ పెద్ద వంక ఉండేదని ఇప్పుడు అది అక్రమార్కుల ఆక్రమణ కు గురై కుచించుకుని పోయి చిన్న కాలువ మాదిరిగా తయారై అటు పోయే నీళ్లన్నీ కాలనీ లోకి వచ్చి దాదాపు ఐదు అడుగులు



వరకు నీళ్ళు వచ్చి కాలనీ మొత్తం జలయమం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ళలోకి విషపురుగులు వస్తున్నాయని. చివరికి తమ పిల్లలను స్కూల్ కు తీసుకొని పోవడానికి పిల్లలతో సహా కింద పడ్డామని తెలిపారు. మా ఒకటవ వార్డుకు కౌన్సిలర్ గా, మున్సిపల్ చైర్మన్ గా డా, రఘు ఉన్నారని, ఇంతవరకు పలుకరించిన పాపాన పోలేదని వాపోయారు. ఇంతవరకు ఏ సచివాలయం సిబ్బంది గాని, ఏ అధికారి గాని వచ్చి చుసిన పాపాన పోలేదని, కనీసం ఎలా ఉన్నారని కూడా చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు తమ సమస్య పట్ల స్పందించి, తక్షణమే శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.

# విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా.

- ముమ్మరంగా బాంబ్ స్క్వాడ్ పోలీసుల తనిఖీలు.
- విజిబుల్ పోలీసింగ్ చేయాలని జిల్లా పోలీసులను
- ఆదేశించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ .



**సీ కే న్యూస్ ప్రతినిధి,ఎమ్మిగనూరు అక్టోబర్ 09,** జిల్లా ఎస్పీ ఆదేశాలతో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా కర్నూలులో భారతదేశ ప్రధానమంత్రి పర్యటన సంధర్భంగా ప్రజల భద్రత , రక్షణలో అన్ని ముఖ్య కూడళ్లు, జనం రద్దీగా ఉండే ప్రదేశాలు, రహదారులపై సంచరిస్తూ పోలీసు పెట్రోలింగ్ చేస్తూ గస్తీ ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎటువంటి నేరాలు జరగకుండా గస్తీని పటిష్ట చేశారు. పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు.

# కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కు అలయ్ బలయ్ ఆహ్వానం....

**కుల సంఘాలు అన్ని సంఘటితంగా,కలిసి కట్టు గా జరుపుకోవాల్సిన పండుగ ఎమ్మెల్యే కె పి వివేకానంద**



**సీ కే న్యూస్ ప్రతినిధి కుత్బుల్లాపూర్ ,** మాదిగల అలయ్ బలయ్ ఆహ్వాన పత్రికను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కె పి వివేకానంద కు ఇచ్చి కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు, సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని సంఘాల నాయకులు ప్రజలు కలిసి కట్టుగా పండగల జరుపుకోవాలని పిలుపు ఇచ్చారు. మాదిగల అలయ్ బలయ్ కార్యక్రమం ప్రతి సంవత్సరం లాగానే అక్టోబర్ 12 న వి ఐ పి ఫంక్షన్ హాల్ సూరారం నందు ఎంతో ఘనంగా జరుపుకుంటున్నాము, కావున పార్టీలకు, సంఘాలకు అతీతంగా ప్రతి మాదిగ బిడ్డ పాల్గొనవలసిన సందర్భం అని మహా ఎమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ముత్యపాగ నర్సింగ్ రావ్ మాదిగ అన్నారు.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ముత్యపాగ శ్రీశైలం మాదిగ మాట్లాడుతూ మాదిగల ఐక్యత, ఆత్మగౌరవం, సామాజిక సమానత్వం కోసం ప్రతి సంవత్సరం నిర్వహించే "మాదిగల అలయ్ బలయ్" వేడుకలో అన్ని వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని సామాజిక సమరసతను బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు. "మాదిగ సమాజ అభివృద్ధి కోసం పోరాటం చేస్తున్న ప్రతి ఒక్కరూ ఈ వేడుకకు రావాలని, ఇది కేవలం సాంస్కృతిక వేడుక మాత్రమే కాక, సమాజ ఐక్యతకు ప్రతీక" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహా ఎమ్ ఆర్ పి ఎస్ మీడియా ఇంచార్జి రాగాల ఆనంద్ కుమార్ మాదిగ ఎంఆర్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైయస్ జగన్ అంటే బాబుకు భయం

- స్టీల్‌ప్లాంట్ కార్మికులను వైయస్ జగన్ కలవకూడదనే రూట్ మార్చారు
- మాజీ మంత్రులు కన్నబాబు, అమర్ నాథ్, రజిని

**సీ కే న్యూస్ ప్రతినిధి విశాఖపట్నం:** వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి అంటే సీఎం చంద్ర బాబుకు భయమని.. అందుకే మెడికల్ కళాశాల పరిశీలించడానికి వెళ్తున్న తమ అధినేత పర్యటనకు ఆంక్షలు విధిస్తూ అడ్డుకుంటున్నారంటూ ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్, మాజీమంత్రి కురసాల కన్నబాబు మండిపడ్డారు. విశాఖలో బుధవారం మాజీ మంత్రులు గుడివాడ అమర్ నాథ్, విడదల రజినీతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. వైయస్ జగన్ పర్యటన యథావిధిగా కొనసాగుతుందని కన్నబాబు తేల్చి చెప్పారు. ఈ పర్యటనకు వెళ్లకుండా తమ పార్టీ నాయకులకు ఫోన్చేసి పోలీసులు బెదిరిస్తున్నారని.. ఇలా చేస్తే వైయస్ జగన్ పర్యటన ఆగుతుందని అనుకుంటే అది వారి అవివేకమన్నారు. వైయస్ జగన్ తిరుగు ప్రయాణంలో కేజీహెచ్‌లో పచ్చకామెర్లతో చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శిస్తారని చెప్పారు. రజినీ, అమర్నాథ్ మాట్లాడుతూ వైయస్ జగన్ పర్యటనకు గాజువాక, కూర్మన్నపాలెం, అనకాపల్లి మీదుగా నర్సీపట్నం వెళ్లేం దుకు అనుమతి అడిగామని.. కానీ పోలీసులు రూటు మార్చారన్నారు. స్టీల్ ప్లాంట్ కార్మికులను జగన్ కలవకూడదనే ఇలా మార్చారని ఆరోపించారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# గాంధీని విమర్శించడం ఫ్యాషన్ అయిపోయిందా ?

ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన వారిలో మహాత్ముడు ముందు వరసలో ఉంటారు. అది వాస్తవం కూడా. అయితే నాణేనికి రెండవ కోణం ఉన్నట్లుగా చరిత్రలో మరో వైపు కూడా ఉంటుంది. అందులో ఇతర నాయకులు కూడా జాతీయ స్థాయిలో పోరాడారు. బ్రిటిష్ వారి మీద గట్టిగా ఉద్యమించారు. అలా అందరూ కలిస్తేనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. ఇందులో ఒకరు తక్కువ కానీ ఎక్కువ కానీ ఏమీ లేదు నిజం చెప్పాలంటే ఆ కాలంలో ఉన్న జాతీయ నాయకులు ఎవరూ గాంధీని విమర్శించినది లేదు అని గుర్తుంచుకోవాలి.

**నమ్మలేని నిజం :**

గాంధీ మరణించి దాదాపుగా ఎనభై ఏళ్ళు దగ్గర అవుతోంది. అయినా ఇంకా భారత జాతి ఆయనను గుర్తు పెట్టుకుంటోంది అంటే అది చాలదా ఆయన మహాత్ముడు అనడానికి ఇది ఒక విధంగా నమ్మలేని నిజం. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ వంటి వారు కూడా గాంధీని చూసి అబ్బురపడ్డారు. రక్తమాంసాలతో నడిచే ఒక మానవ మూర్తి ఒక తరంలో జాతిని నడిపించారని తెలిస్తే తర్వాత తరాలు ఆశ్చర్యపోతాయని అన్నారు. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ మహాత్మా గాంధీని ఎంతో ఆరాధించారన్నది చరిత్ర పుటలలో భద్రంగా ఉంది. గాంధీని తన కాలపు రాజకీయ వ్యక్తులందరిలో అత్యంత జ్ఞానోదయం కలిగిన వ్యక్తిగా భావించి ఆయన అహింసాయుత ప్రతిఘటనను ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ప్రశంసించారు. 1939లో రాసిన ఒక లేఖలో ఐన్‌స్టీన్ రాబోయే తరాలు ఇలాంటి వ్యక్తి ఈ భూమిపై ఎప్పుడూ నడయాడాడని నమ్మకపోవచ్చు అని రాశాడు. ఇద్దరూ లేఖలు మార్చుకున్నారు కానీ ఎప్పుడూ కలవలేదు. అన్యాయాన్ని ఎదుర్కోవడానికి గాంధీ అహింసను ఉపయోగించడం ద్వారా ఐన్‌స్టీన్ ప్రేరణ పొందాడు, ముఖ్యంగా యూరప్‌లో పెరుగుతున్న హింస తీవ్రవాదాన్ని దృష్టిలో ఉంచుకుని ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ఈ వ్యాఖ్యలు చేశారు.

**దేశ విభజనకు కారణం కాదా :**

చరిత్ర లోతుల్లోకి వెళ్తే గాంధీ గురించి ఎన్నో విషయాలు వెలుగు చూస్తాయి. దేశ విభజనకు గాంధీ ఏ మాత్రం కారణం కాదని చరిత్రకారులు చెబుతారు. అంతే కాదు ఆయన భారత్ నుంచి ప్రత్యేక దేశంగా పాకిస్తాన్ విడిపోవడానికి ఏ మాత్రం ఇష్టపడలేదు. అఖండ భారతం కోసం ముస్లిం లీగ్ నాయకుడు జిన్నాతో గాంధీ 1942 ప్రాంతంలో ఏకంగా 18 సార్లు చర్చలు జరిపారన్నది చరిత్రలో ఉన్న విషయం. హిందూ ముస్లిం భాయీ భాయీ అని గాంధీ నినదించారు. ఈశ్వర్ అల్లా తేరే నామ్ అని ఆయన ప్రవచించారు. భారత్ బలంగా ఒక్కటిగా ఉండాలని అభిలషించారు.

**అయిదు సార్లు హత్యాయత్నం :**

గాంధీ మీద అయిదు సార్లు హత్యా యత్నం జరిగింది అన్నది చరిత్రలో ఉంది. 1934 జూన్ 25న పూణెలో తొలిసారి గాంధీ మీద హత్యా యత్నం జరిగింది. అలాగే 1944 జూలై లో పంచగనిలో రెండోసారి గాంధీ మీద హత్యా యత్నం జరిగింది. అదే ఏడాది సెప్టెంబర్ లో మూడవసారి సేవాగ్రాం లో గాంధీ మీద హత్యా యత్నం జరిగింది. నాలుగో సారి 1946 జూన్ 29న పూణేలో హత్యా యత్నం చోటు చేసుకుంది. అయిదో సారి 1948 జనవరి 20న ఢిల్లీలో గాంధీ మీద హత్య ప్రయత్నం జరిగింది ఇక చివరి సారి 1948 జనవరి 30న సాయంత్రం 5.17 సమయంలో గాంధీ మీద జరిగిన చివరి హత్య ప్రయత్నం సక్సెస్ అయింది. ప్రార్థన కోసం వెళ్తున్నసందర్భంలో చివరికి మహాత్మా గాంధీని చంపడంలో ఆయన వ్యతిరేక శక్తులు విజయం సాధించాయి.

**దారుణమైన విషయం :**

ఈ దేశం కోసం జాతి కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ వంటి మహనీయుల విషయంలో వర్తమాన తరంలో చాలా మంది తేలికగా మాట్లాడుతూ ఉంటారు. అంతే కాదు మహాత్ముడిని విమర్శించేందుకు సైతం తెగబడుతూంటారు. అది ఒక ఫ్యాషన్ గా కూడా మారింది అన్నది చాలా మంది భావన. తాజాగా టాలీవుడ్ కి చెందిన ఒక నటుడు అత్యంత జుగుప్సాకరంగా గాంధీ మీద విమర్శలు చేసారు. నిజానికి గాంధీ కుటుంబీకులు ఎవరూ రాజకీయాల్లో లేరు. అధికార పదవులు ఎవరూ పొందలేదు. గాంధీ కూడా ఏ పదవీ తీసుకోలేదు. కానీ ఆయనను విమర్శించే గొంతులు పెరిగిపోతున్నాయి అన్నదే గాంధేయవాదుల ఆవేదన. గాంధీని మెచ్చుకోకపోయినా ఫర్వాలేదు కానీ విమర్శించడం ఇకనైనా ఆపేయాలి. జాతి మూల పురుషులుగా ఉన్న వారిని తరాలకు స్ఫూర్తిదాతలుగా నిలిచిన వారిని విమర్శించడం అన్నది మానుకోకపోతే అది ఈ జాతికే ఒక అవమానంగా ఉంటుంది. ఇకనైనా దీనికి అడ్డుకట్ట పడాలి. ఆ విధంగా ప్రభుత్వాలు కూడా ఒక కచ్చితమైన నిర్ణయం తీసుకుని వీలైతే తగిన చర్యలకు ఉపక్రమించాలన్నది గాంధేయవాదుల భావన. సోషల్ మీడియాలో గాంధీ అభిమానుల ఆత్మ ఘోష ఇదే వినిపిస్తోంది.

# ఇంట్లో మొక్కలు పెంచితే.. బోలెడన్ని ప్రయోజనాలు

## గాలిని శుభ్రం చేసే శక్తి మొక్కలకు ఉంది

## వీటి నుంచి అదే పనిగా స్వచ్ఛమైన ఆక్సిజన్ విడుదల

## ఒత్తిడి, ఆందోళన నుంచి ఉపశమనం

## ఇంటి మొక్కలతో నాణ్యమైన నిద్ర, ఆరోగ్యం

కొందరు ఇంట్లో కొంచెం ఖాళీ స్థలం ఉన్నా దాన్ని మొక్కలతో నింపేస్తారు. పూల కుండీల్లో తమకు నచ్చిన మొక్కలను పెంచుకుంటూ, ప్రాణంగా చూసుకుంటారు. మొక్కలపై, పర్యావరణంపై ప్రేమతోనే అనుకోకండి. మొక్కలను పెంచడం వల్ల అదనంగా మనకూ ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఈ మధ్య సోషల్ మీడియాలో ఒక అంశం తెగ ట్రెండింగ్ అయింది. కూలర్ లో నీళ్లు పోస్తున్న ఫొటోను పెట్టి.. 'మొక్కలకు నీళ్లు పోస్తే ఈ అవస్థ తప్పేదిగా' అంటూ క్యాప్షన్ పెట్టారు. ఇది చాలా మందిని ఆలోచింపచేసింది. ఇందులో నిజంగా ఎంతో అర్థం ఉండడంతో తెగ షేర్ కూడా అయింది. అవును నిజమే, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటికి నీళ్లు పోసి, అవి చెట్లుగా మారితే బతికి ఉన్నంత కాలం అవి మనకు నీడను ఇవ్వడమే కాదు. ఎంతో కాలుష్యాన్ని తగ్గిస్తాయి. వేడి నుంచి ఉపశమనాన్ని, పర్యావరణ కాలుష్యం నుంచి రక్షణనిచ్చే చెట్లకు ప్రాధాన్యం ఇవ్వడం చాలా అవసరం.

**వాయు నాణ్యత**

ఇంట్లో ఎయిర్ ప్యూరిఫయర్ అవసరం నేడు ఎంతో ఉంది. దీనికి కారణం వాయు, పారిశ్రామిక కాలుష్యం అధికం కావడమే. ఇంట్లో ఒక ప్యూరిఫయర్ ఉంటే ఎంత మేలు చేస్తుందో తెలియదు కానీ, ఒక్క చెట్టు ఉంటే అంతకంటే ఎక్కువ మేలు చేస్తుందని చెప్పొచ్చు. మొక్కలు సహజంగానే గాలిని ఫిల్టర్ చేసే సాధనాలు. గాల్లోంచి హాని కారకాలను తొలగిస్తాయి. ఇంట్లోని కుండీల్లో పెంచుకునే స్పైడర్ ప్లాంట్స్, పీస్ లిల్లీస్ తదితర మొక్కలు హానికారక టాక్సిన్లను తొలగిస్తాయి. ఇంట్లో గాలి నాణ్యతను పెంచుతాయి.

**ఒత్తిడి, ఆందోళన నుంచి ఉపశమనం**

ఇంట్లో మొక్కలతో మరో ప్రయోజనం మనలో ఒత్తిడి



తగ్గుతుంది.

ఆందోళన కూడా ఉపశమిస్తుంది. ఎందుకంటే మొక్కల నుంచి స్వచ్ఛమైన ఆక్సిజన్ విడుదల అవుతుంది. అది మనసుకు ఉల్లాసాన్నిస్తుంది. మొక్కలు చుట్టూ ఉంటే మరింత సమర్థవంతంగా పనిచేస్తారని, జ్ఞాపకశక్తికి చురుగ్గా మారుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. మెదడుపై మొక్కలు చూపించే సానుకుల ఫలితాలే దీనికి కారణం.

**వ్యాధి నిరోధక శక్తి**

ఇంట్లో పెంచుకునే మొక్కలతో వ్యాధి నిరోధక శక్తి బలపడుతుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. మొక్కలు ఫైటోసైడ్స్ ను విడుదల చేస్తాయి. బ్యాక్టీరియా, వైరస్ పై పోరాడడంలో సాయపడే సహజ రసాయనం ఫైటోసైడ్స్.

**నాణ్యమైన నిద్ర**

మొక్కలు మన నిద్ర నాణ్యతను కూడా పెంచుతాయి. ఎందుకంటే మొక్కల నుంచి మనకు చక్కని ఆక్సిజన్ అందడం వల్ల నిద్ర నాణ్యత మెరుగు పడుతుంది. ఒత్తిళ్లు కూడా తగ్గుతాయి. కనుక మంచి నిద్ర సాధ్యపడుతుంది.

# రోజువారీ ఇవి అందేలా చూసుకుంటే.. జుట్టు రాలడాన్ని నివారించవచ్చు!

## శిరోజాలకు పోషకాల అవసరం ఎంతో

## బయోటిన్, విటమిన్ ఈ, సీ, ఏ అందేలా చూసుకోవాలి

## ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ తోనూ ప్రయోజనం



శిరోజాలు రాలిపోవడం వెనుక ఎన్నో కారణాలు ఉంటాయి. పోషకాలు లోపించొచ్చు. లేదంటే ఒత్తిడి, ఆందోళన కారణం కావచ్చు. హార్మోన్లలో మార్పులతోనూ శిరోజాలు రాలిపోయే సమస్య ఎదురవుతుంది. అయితే కారణాన్ని గుర్తిస్తే ఈ సమస్యను సులభంగానే నయం చేసుకోవచ్చు. నివారించలేని సమస్య ఇది కానే కాదు. ముఖ్యంగా శిరోజాలకు బలాన్నిచ్చే ముఖ్యమైన పోషకాలు కొన్ని ఉన్నాయి. వీటిని రోజువారీ ఆహారం రూపంలో అందేలా చూసుకోవాలి.

**బయోటిన్**

ఇది బీ 7 విటమిన్. ఇది లోపించడం వల్ల శిరోజాలకు బలం తగ్గుతుంది. బయోటిన్ లోపించినప్పుడు జుట్టు కుదుళ్లకు సరిపడా ఆక్సిజన్ సరఫరా కాదు. దీంతో జుట్టు కుదుళ్లు బలహీనపడతాయి. దాంతో జుట్టు రాలుతుంది. 18 ఏళ్లు నిండిన వారు ప్రతి రోజూ 30 ఎంసీజీ నుంచి 100 ఎంసీజీ వరకు బయోటిన్ అందేలా చూసుకోవాలి. బయోటిన్ కొంచెం ఎక్కువైనా మూత్రం ద్వారా విసర్జితం అవుతుంది.

**విటమిన్ ఏ**

సాధారణంగా విటమిన్ ఏ అంటే కంటి ఆరోగ్యానికే అనుకుంటుంటాం. కానీ, ఇది శిరోజాల ఎదుగుదలకూ ముఖ్యమే. విటమిన్ ఏ ఎక్కువైనా ప్రమాదమే. అందుకని రోజులో 900 ఎంసీజీ పరిమాణం మించకుండా విటమిమన్ ఏ తీసుకోవచ్చు. ఎక్కువ తీసుకుంటే అదనపు మొత్తాన్ని మన శరీరం మూత్రం ద్వారా బయటకు పంపలేదు. శరీరంలోనే నిల్వ చేసుకుంటుంది. కనుక మోతాదు మించకూడదు.

**ఐరన్**

మన శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్ ను ఎర్ర రక్త కణాలు చేరవేస్తాయి. అప్పుడు జీవక్రియలు సాఫీగా నడుస్తాయి. కనుక ప్రతి ఒక్కరూ ఐరన్ లోపం లేకుండా చూసుకోవాలి. ఐరన్ లోపిస్తే జుట్టు కూడా రాలిపోతుంది. రోజులో పెద్దవారు గరిష్టంగా 45 ఎంజీ మించకుండా ఐరన్ అందేలా చూసుకోవాలి.

**ఒమెగా 3**

ఇవి మంచి కొవ్వులు. జుట్టు ఎదిగేందుకు సైతం ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉపయోగపడుతాయి. జుట్టు రాలిపోతున్న వారికి ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్, 6 యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లను ఇచ్చి చూసినప్పుడు మంచి ఫలితాలు కనిపించాయి.

**విటమిన్ డీ**

విటమిన్ డీ లోపం అలోపీసియాకు దారితీస్తుంది. అంటే మహిళల్లో బట్టతలను ఇలా చెబుతారు. వెంట్రుకలకు సంబంధించి కొత్త ఫాలికల్స్ ఏర్పడడంలో విటమిన్ డీ ప్రభావం ఉంటుందని ఓ అధ్యయనంలో వెల్లడైంది. పెద్దలు రోజువారీ 600 ఐయూల మేరకు విటమిన్ డీ అందేలా చూసుకోవాలి.


**విటమిన్ ఈ**

విటమిన్ ఈ కూడా జుట్టు ఆరోగ్యంగా ఎదిగేందుకు అవసరం. ఇది లోపించినా జుట్టు రాలిపోవచ్చని పలు అధ్యయనాలు వెల్లడించాయి. రోజువారీగా 3-4 ఎంజీ మేర తీసుకోవచ్చు.

**విటమిన్ సీ**

వ్యాధి నిరోధక శక్తిని విటమిన్ సీ పెంచుతుంది. చర్మం, శిరోజాల ఆరోగ్యానికి కారణమయ్యే కొల్లాజెన్ ను పెంచుతుంది. రోజులో 50-75 ఎంజీ మధ్య విటమిన్ సీని ఆహారం ద్వారా అందేలా చూసుకోవాలి. పోషకాల లోపం లేకుండా జాగ్రత్త పడిన తర్వాత కూడా జుట్టు రాలే సమస్య తగ్గకపోతే.. అప్పుడు వైద్యుల సలహా అవసరపడుతుంది.

# మూడు సినిమాల ప్రీ ప్రొడక్షన్ తో ఒకే ఒక్కడు!



ఇప్పటి రోజుల్లో ఓ స్టార్ హీరో కొత్త సినిమా మొదలు పెట్టాడు అంటే? మరో సినిమా పనులు మొదలవ్వడానికి కనీసం ఏడాదిన్నర నుంచి రెండేళ్లు అయినా సమయం పడుతుంది. చాలా మంది స్టార్ హీరోలిప్పుడు ఏడాదికి ఒక సినిమా కూడా రిలీజ్ చేయలేకపోతున్నారు. పాన్ ఇండియా మోజులో పర్ఫెక్షన్ కోసం సంవత్సరాలు సమయం కేటాయి స్తున్నారు. మొదలు పెట్టిన సినిమా రిలీజ్ చేసే వరకూ మరో సినిమా ఆలోచన లేకుండా హీరోలు పని చేస్తున్నారు. కానీ ఓ పాన్ ఇండియా స్టార్ మాత్రం ఒక సినిమా సెట్స్ లో ఉండగానే మరో మూడు సినిమాలు ప్రీ ప్రొడక్షన్ స్టేజ్ లో ఉన్నాయని ఎంత మందికి తెలుసు.

**వాళ్లిద్దరితో డార్లింగ్ బిజీగా ఉన్నా:**

ఆ రకంగా ఆస్టార్ హీరో ఓ రికార్డే సృష్టించాడు. ఇంతకీ ఎవరా హీరో అంటే వివరాల్లోకి వెళ్లాల్సిందే. అతడు ఎవరో కాదు డార్లింగ్ ప్రభాస్. ప్రస్తుతం ప్రభాస్ హీరోగా రెండు సినిమాలు ఆన్ సెట్స్ లోఉన్న సంగతి తెలిసిందే. మారుతి దర్శకత్వంలో -రాజాసాబ్-, హను రాఘవపూడి దర్శకత్వంలో-ఫౌజీ- చిత్రాలు సెట్స్ లో ఉన్నాయి. ఈ రెండు సిని మాలు పూర్తి చేసే వరకూ ప్రభాస్ మరో సినిమా పట్టాలెక్కించే పరిస్థితి ఉండదు. కానీ డార్లింగ్ నటించాల్సిన మూడు ప్రాజెక్ట్ లు ఇప్పుడు ఒకేసారి ప్రీ ప్రొడక్షన్ పనులు జరగడం విశేషం. అవే -కల్కి 2- సలార్-2-స్పిరిట్- చిత్రాలు. వీటిలో ముందుగా సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించాల్సిన స్పిరిట్ పట్టాలెక్కనుంది.

**బిజీగా ఉన్నా ప్రీ ప్రొడక్షన్ కి నోబ్రేక్:**

ఈ నేపథ్యంలో ఆ సినిమా ప్రీ ప్రొడక్షన్ పనుల్లో సందీప్ -యానిమల్- రిలీజ్ అనంతరం బిజీ అయ్యాడు. ఇప్పటికీ ఆ పనులు జరుగుతూనే ఉన్నాయి. అలాగే నాగ్ అశ్విన్ తో -కల్కి 2- కూడా పూర్తి చేయాల్సి ఉంది. -కల్కి 2898- రిలీజ్ అనంతరం నాగీ రెండవ భాగం పనుల్లోనే నిమగ్నమయ్యాడు. మరో సినిమా ఆలోచన లేకుండా ప్రభాస్ వచ్చే లోపు తాను సిద్దంగా ఉండాలని ఎక్కడా డీవియేట్ కాకుండా ఒకే ప్రాజెక్ట్ పై పని చేస్తున్నాడు. మరోవైపు -సలార్ 2- ప్రీ ప్రొడక్షన్ జరుగుతుంది. ఆ సినిమా దర్శకుడు ప్రశాంత్ నీల్ -డ్రాగన్- షూటింగ్ లో బిజీగా ఉన్నా? ఆ సినిమా తో సంబంధం లేకుండా ప్రశాంత్ నీల్ టీమ్ -సలార్ 2- ప్రీ ప్రొడక్షన్ పూర్తి చేస్తోంది.

**లెజెండ్స్ తర్వాత ఆ ఛాన్స్ డార్లింగ్ ఒక్కడికే:**

మధ్యలో నీల్ అటెండ్ అవుతూ అవసరమైన సూచనలు..సలహాలిచ్చి వెళ్తున్నాడు. అత్యవసరం అనుకుంటే తా ను ఎక్కడున్నా? ఫోన్ టచ్ లోకి వస్తున్నారు. ఇలా ప్రభాస్ నటించాల్సిన మూడు సినిమాలు ఒకేసారి ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకోవడం ఓ రికార్డు అనే చెప్పాలి. ఇంత వరకూ నెటి జనరేషన్ టాలీవుడ్ లో ఏ హీరో విషయంలో ఇలా జరగలేదు. టాలీవుడ్ చరిత్రలోనే ఇది తొలిసారి కావొచ్చు. సీనియర్ నటులు ఎన్టీఆర్, ఎన్నార్, కృష్ణ, శోభన్ బాబు ఆ తర్వాత జనరేషన్ కు చెందిన చిరంజీవి లాంటి నటులు మూడు షిఫ్టులు పనిచేసే సమయంలో ఇలాంటి పరిస్థితులు చూసేవారు. నెటి జనరేషన్ స్టార్లలో ప్రభాస్ ఒక్కడే ఆ ఛాన్స్ తీసుకున్నారు.





# పిక్‌టాక్ : చూపులతో చంపేసే అందం

బుల్లి తెర నుంచి వెండి తెరపై అడుగు పెట్టి అక్కడ ఇక్కడ అనే తేడా లేకుండా ప్రతి చోట తన అందంతో అలరించిన ముద్దుగుమ్మ షామా సికిందర్. బాలీవుడ్‌లో ఈ అమ్మడికి మంచి గుర్తింపు ఉంది. షామా సికిందర్ బుల్లి తెరపై చేసిన సందడి అంతా ఇంతా కాదు. హీరోయిన్‌గా వచ్చిన చిన్నా చితక ఆఫర్ల విషయంలో ఆచితూచి అడుగు వేస్తూ ఆఫర్లకు కమిట్ అవుతున్న షామా సికిందర్ సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది. స్టార్ హీరోయిన్స్ స్థాయిలో ఈమెకు ఇన్‌స్టాగ్రామ్‌లో మంచి ఫాలోయింగ్ ఉంది. ఈమె ఏ ఫోటో షేర్ చేసినా వెంటనే వైరల్ కావడం మనం చూస్తూ ఉంటాం. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం కావడంతో నెట్టింట ఎప్పుడూ ఈమె వైరల్ అవుతూనే ఉంటుంది అంటూ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తూ ఉంటారు.

**అందాల షామా సికిందర్ ఫోటోలు వైరల్**

ఇన్‌స్టాగ్రామ్‌లో ఈమెకు ఉన్న ఫాలోయింగ్ నేపథ్యంలో ఎప్పటికప్పుడు ఆకట్టుకునే అందాల ఫోటోలను షేర్ చేయడం మనం చూస్తూ ఉంటాం. తాజాగా మరోసారి షామా సికిందర్ ఆకట్టుకునే అందమైన ఫోటోలను షేర్ చేసింది. ఈ ఫోటోలు ప్రస్తుతం కుర్రకారు గుండెల్లో గుబులు రేపుతున్నాయి. ఈ స్థాయిలో తన అందంతో మతి పోగొడుతున్న షామా సికిందర్ రెడ్ డ్రెస్‌లో అది కూడా క్లీ వేజ్ షో చేయడం ద్వారా నెటిజన్స్ చూపు తిప్పలేక పోతున్నారు. ఈ స్థాయిలో అందంగా ఉంది.. ఈమె వయసు రెండు పదులు అయ్యి ఉంటుందని కొందరు అనుకుంటూ ఉంటారు. కానీ ఈమె వయసు 44 ఏళ్లు. నాలుగు పదుల వయసులోనూ రెండు పదుల వయసు అమ్మాయి మాదిరిగా అందంగా ఆకర్షణీయంగా కనిపిస్తుంది అంటే ఈమె సత్తా ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఈమె అందాల ఫోటోలకు అంతా ఫిదా అవ్వాల్సిందే.

**ఇన్‌స్టాగ్రామ్‌లో అందమైన ఫోటో షూట్స్**

ఈ వయసులోనే షామా సికిందర్ ఇలా ఉండి ఉంటే అప్పట్లో ఎలా ఉండేదో కదా అంటూ చాలా మంది అనుకుంటూ ఉంటారు. నిజంగానే అప్పట్లోనే ఈమె తన అందంతో బుల్లి తెర ప్రేక్షకులను షేక్ చేసింది. 16 ఏళ్ల వయసులోనే ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ఈమెకు తక్కువ సమయంలోనే మంచి గుర్తింపు దక్కింది. కెరీర్ ఆరంభంలో వెండి తెర ప్రేక్షకుల కంటే బుల్లి తెర ప్రేక్షకులు ఈమెను ఎక్కువగా ఆధరించారు. అందుకే ఈ అమ్మడికి బుల్లి తెర నుంచి ఎక్కువ ఆఫర్లు వచ్చాయి. సుదీర్ఘ కాలం పాటు బుల్లి తెరపై తన సత్తా చాటిన షామా సికిందర్ అప్పుడప్పుడు మాత్రం వెండి తెరపై కనిపించింది. కానీ వెండి తెరపై ఈమె చేసిన సందడి పెద్దగా వర్కౌట్ కాలేదు. ముఖ్యంగా ఈమె చేసిన సినిమాలు అదృష్టం కలిసి రాకపోవడంతో ఫ్లాప్ అయ్యాయి. అంతే కాకుండా ఈమె సినిమాలకు విమర్శలు తప్పలేదు.

**బుల్లి తెరపై షామా సికిందర్ సక్సెస్**

ఈమె అందం బుల్లి తెరకు, సోషల్ మీడియాకే పరిమితం కావడం పట్ల చాలా మంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాపం షామా సికిందర్ కంటే చాలా అందం తక్కువ ఉన్న వారు ఇండస్ట్రీలో స్టార్స్‌గా, పెద్ద సినిమాల్లో నటిస్తున్నారు. కానీ షామా సికిందర్ మాత్రం అందం ఉన్నా, ప్రతిభ ఉన్నప్పటికీ ఆఫర్లు దక్కించుకోవడంలో విఫలం అవుతోంది అంటూ నెటిజన్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతానికి ఈ అమ్మడు చేస్తున్న సినిమాలు ఏమీ లేవు. కానీ భవిష్యత్తులో సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టి బాలీవుడ్‌తో పాటు సౌత్ ఇండియాలోనూ పెద్ద సినిమాలు చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. మరి అభిమానుల కోరిక మేరకు ఈ అమ్మడు సినిమాల్లో బిజీ అయ్యేనా, సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టి క్యారెక్టర్ ఆర్టిస్టుగా బిజీ అయ్యేనా చూడాలి.

